జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 15, సెప్టెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం


## గణపతి ముందు ఏమిటీ కుప్పిగంతులు?

- డిజెల సంప్రదాయం ఎక్కడిది?
- సినిమా పాటల గంతులేమిటి?
- ముస్లిం, క్రైస్తవులను చూసి నేర్చుకోండి
- ఇదేనా మన సంస్కృతీ సంప్రదాయం?
- పెరుగుతున్న గణపతులు?.. తరుగుతున్న ఐక్యతకు సంకేతమే



7లో..

(సండే స్పెషల్)

## మైనింగ్‌లో జగన్ సన్నిహితులకే

# మళ్లీ 'రెడ్డి' కార్పెట్





- జగన్ జమానా కంపెనీలకే మళ్లీ కొనసాగింపు
- సీనరేజీ వసూళ్లన్నీ మళ్లీ పాత కంపెనీలకే
- మళ్లీ మీసం మెలేసిన కాంగ్రెస్ మంత్రి పొంగులేటి కంపెనీ
- ప్రైవేటు కంపెనీలకు వసూళ్ల బాధ్యతలా?
- తెలంగాణ మంత్రి కంపెనీలకే 'రెడ్డి' కార్పెట్
- బాబుకు తెలియకుండా నిర్ణయాలు?
- సర్కారు కళ్లకు అధికారుల గంతలు
- చక్రం తిప్పిన ఓ మీడియా సంస్థ అధినేత
- అదేరోజు ఆయన పవర్ ప్రాజెక్టుకూ అనుమతులు?
- మరో లైవ్ టె లికాస్టు అనుమతులూ అదేరోజు?
- గతంలో ఆ కంపెనీలపై విరుచుకుపడ్డ టీడీపీ
- అధికారంలోకి వస్తే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరిక
- ఇప్పుడు మళ్లీ అవే కంపెనీలకు అనుమతులపై నేతల విస్మయం
- చంద్రబాబుకు చెప్పకుండానే అధికారుల అనుమతులు
- మైనింగ్ శాఖ మంత్రి నిమిత్త మాత్రుడేనా?
- ఆ కంపెనీల కొనసాగింపుపై టీడీపీ సీనియర్ల అసంతృప్తి
- మండిపడుతున్న టీడీపీ సోషల్‌మీడియా సైన్యం
- జిల్లాల్లో నిలిచిపోయిన మైనింగ్ కార్యకలాపాలు

(మార్తి సుబ్రహ్మణ్యం)

జగన్ జమానాలో ఓ రేంజ్‌లో డబ్బులు దండుకున్న ఏ కంపెనీలయినా కూటమి సర్కారు రాగానే సహజంగానే హడలిపోవాలి. తమ అనుమతులు ఎక్కడ రద్దు చేస్తుందో.. వాటిపై ఎక్కడ విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తుందోనని నిలువునా వణికిపోవాలి. ఎందుకంటే.. ఎన్నికల ముందు వరకూ ఈ కంపెనీలకు ఇచ్చిన సీనరేజీ వసూళ్ల విధానంపై, విపక్షంలో ఉన్న టీడీపీ అగ్గిరాముడి మాదిరిగా అంతెంత్తున కాలు-కత్తులూ దూసింది కాబట్టి!

కానీ ఇప్పుడు సీన్ రివర్స్. కూటమి సర్కారు వచ్చిన వెంటనే.. జగన్ జమానాలో దర్జాగా మైనింగ్ సీనరేజీ వసూలు చేసిన అవే కంపెనీలకు, మళ్లీ 'రెడ్డి' కార్పెట్ వేసింది. తెలంగాణ మంత్రి గారి కంపెనీకయితే ఇంకో జిల్లాను అదనంగా, పువ్వుల్లో పెట్టి మరీ అప్పగించింది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి మూల'ధనం'గా ఉన్న సదరు మంత్రిగారి కంపెనీ, జగనన్న జమానాలో ధగధగ మెరిసింది. అన్ని కాంట్రాక్టులూ ఆయనకే దక్కేవి. మళ్లీ ఇప్పుడూ ఆ మెరుపులు కొనసాగుతుండటమే విచిత్రం. అదే ఇప్పుడు టీడీపీ సీనియర్ల అసంతృప్తికి కారణమవుతోంది. ఇది బయటకు తెలిస్తే పార్టీ పరువు ఏమవుతుందన్నది వారి ఆందోళన.


అసలు ఇవన్నీ సీఎం చంద్రబాబుకు తెలియకుండా, అధికారులే నిర్ణయాలు తీసుకుంటున్నారన్నది వారి అనుమానం. ఇక కూటమిలోనూ ఈ 'రెడ్డి' కార్పెట్ వ్యవహారానికి.. కర్త కర్మ క్రియ ప్రభుత్వానికి సన్నిహితంగా ఉండే, ఓ మీడియా సంస్థ అధినేత అన్నది టీడీపీ వర్గాల్లో జోరుగా జరుగుతున్న చర్చ. ఆయన ఆ కంపెనీల పక్షాన రాయబారం నడపటంతోపాటు.. జగన్ నిలిపివేసిన తన కృష్ణా జిల్లాలోని పవర్ ప్రాజెక్టుకు ఎన్‌ఓసీ.. పనిలోపనిగా లైవ్ టెలికాస్ట్‌కు అనుమతి, ఒకేరోజు తెచ్చుకున్నారన్నది ఆ చర్చల సారాంశం.

పార్టీ-ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపడిన కీలక వ్యవహారాలు-నిర్ణయాలు పార్టీ అధినేత-సీఎం చంద్రబాబునాయుడుకు తెలియకుండానే, ఐఏఎస్ అధికారుల స్థాయిలో గుంభనంగా జరిగిపోతున్నాయా?.. ఐదేళ్లు ప్రాణాలకు తెగించి జగన్‌పై యుద్ధం చేసి, సాధించిన అధికారానికి ప్రమాదం వస్తోందా? జగన్ జమానాలో కాంట్రాక్టర్లు సంపాదించి వేల కోట్లకు పడగలెత్తిన బడా బాబులకే, కూటమి పాలనలో పెద్దపీట వేయడం వెనక ఉన్నదెవరు? ఇవన్నీ ఏ స్థాయిలో నిర్ణయిస్తున్నారు?

56 రోజులు అన్యాయంగా జైల్లో ఉన్న చంద్రబాబు ఇమేజీతో ఏర్పడిన ప్రభుత్వానికి మచ్చ తెస్తుందెవరు? మైనింగ్ సీనరేజీ కాంట్రాక్టులను తిరిగి జగన్ సన్నిహితులకే కట్టబెట్టిన మిగతా.. 2లో

- జోగి రమేష్ అండతో పాతుకుపోయిన ఎస్‌ఐ పాపారావు
- ప్రభుత్వం మారినా ఇంకా ఆయనే కొనసాగింపు?
- ఇదేం పాలనంటూ టీడీపీ సోషల్‌మీడియా దళం ఫైర్
- దీనికోసమే ఐదేళ్లు పోరాడిందని ఆవేదన
- ఎస్, సీఐల పోస్టింగు వడపోత పనితనం ఇదేనానంటూ ప్రశ్నల వర్షం

## అదే జిత్వానీ.. అదే ఎస్‌ఐ..
## బట్ గవర్నమెంట్ ఛేంజ్



➤ వివరాలు 03లో..





- పేదల కోసం మాట్లాడే వారిలో అసదుద్దీన్ ఓవైసీ ఒకరు
- "ప్రాఫెట్ ఫర్ ది వరల్డ్ " పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## మజ్లిస్ సహకారంతో
# మూసీ ప్రక్షాళన

హైదరాబాద్,మహానాడు:
ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించే అవకాశం నాకు లభించింది. గీత, బైబిల్, ఖురాన్ సారాంశం ప్రపంచశాంతి మాత్రమే. కలిసి కట్టుగా దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్ని మత గ్రంథాలు చెబుతున్నాయి. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు మన ప్రాంతానికి చెందినవారు మిగతా.. 2లో




03 చెప్పేవి నీతి సూత్రాలు.. చేసేది దౌర్జన్యాలు





03 ఇంత చెత్త స్టేట్‌మెంట్ ఏ మంత్రి ఇచ్చి ఉండరు






04 విద్యుత్ రంగంలో దేశానికే ఆదర్శం





05 మడకశిర ప్రాంతంలో భారీ పరిశ్రమలు


06 అసమర్థుడి జీవనయాత్రలా రేవంత్ పాలన


## వడ్ల టెండర్లలో
## రూ.750 కోట్ల
# కుంభకోణం



- సీబీఐ, ఈడీ గవర్నర్‌కి ఫిర్యాదు
- టెండర్లను తక్కువధరకే బిడ్డర్లకు అప్పగించినప్పుడే అవినీతి
- బిడ్డర్లపై కనీస పెనాల్టీ ఎందుకు వేయలేదు?
- డిపాజిట్ ను ఎందుకు జప్తు చేయడం లేదు?
- టన్నుకు రూ. 2,270 బిడ్డర్ మిల్లర్ దగ్గర నుంచి అదనంగా వసూలు
- 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలతో నిండుగా గోదాములు
- రాబోయే 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేస్తారు?
- ఈ వడ్లనే రీసైక్లింగ్ చేసే ప్రమాదం
- గ్యారంటీ లేకుండా ఆ వడ్లను కట్టబెట్టడం ప్రభుత్వ అసమర్థతే
- సీబీఐ విచారణకు బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్

హైదరాబాద్,మహానాడు:
వడ్ల టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పిలిచిన దాదాపు 35 లక్షల టన్నుల వడ్ల టెండర్‌లో పారదర్శకత లోపించిందని, ఇందులో దాదాపు రూ.750 కోట్లకు పైగా కుంభకోణం జరిగినట్లు ఆయన అనుమానం వ్యక్తం చేశారు. టెండర్ల ప్రక్రియ నిర్వహించిన విధానమే ఈ అనుమానాలకు కారణమని ఆయన తెలిపారు.

టెండర్ ప్రక్రియలో పాల్గొన్నవారికి వేలకోట్ల రూపాయల సామర్థ్యం ఉండాలని కండిషన్లు పెట్టి.. తమ అనుయాయులకు మాత్రమే అవకాశం దక్కేలా చేశారని ఆయన దుయ్యబట్టారు. ఎక్కువమంది బిడ్డింగ్‌లో పాల్గొంటే వాళ్ల అక్రమాలకు అవకాశముండదని, కండిషన్లు పెట్టి చాలామంది మిల్లర్లు బిడ్డింగ్ లో పాల్గొనకుండా చేశారని శంకర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వ హించిన మీడియా సమావేశంలో పాయల్ శంకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాల్సిన వడ్ల కొనుగోలు టెండర్లను తక్కువధరకే బిడ్డర్లకు అప్పగించి, వేల కోట్ల రూపాయల అక్రమాలకు, అవతవకలకు కారణమైందని మిగతా.. 2లో

- ప్రభుత్వ ఆసుపత్రుల సేవల పట్ల ప్రజల్లో విశ్వాసం పెంచాలి
- రాజమండ్రి ప్రభుత్వాసుపత్రుల మౌలిక సదుపాయాలు మానవ వనరుల అభివృద్ధికి చర్యలు చేపడతాం
- ప్రజల విశ్వాసం పెంచేలా వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలి
- రోటరీ క్లబ్ అధ్వర్యంలో స్ట్రేచర్‌లు, వీల్ చైర్స్ వితరణ అభినందనీయం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



## కలిసి పని చేద్దాం..
## పరిస్థితుల్లో మార్పులు చేద్దాం

రాజమహేంద్రవరం, మహానాడు:
ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో అందచేసే వైద్య సేవలు పట్ల విశ్వాసం పెంచే ప్రాథమిక బాధ్యత మనపై ఉందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

శనివారం రాజమహేంద్రవరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమీక్ష సమావేశంలో పాల్గొని అనంతరం జిల్లా ప్రభుత్వ బోధన ఆసుపత్రికి మంత్రి స్థానిక ప్రజాప్రతినిధులతో జిల్లా మంత్రితో కలిసి సందర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులలో అందజేసే వైద్య సేవలో మెరుగైన చికిత్స విధానాలు, మౌలిక సదుపాయాల కల్పన పరిస్థితులలో మార్పులు తిధులు రావడానికి మిగతా.. 2లో

## విద్యార్థుల జీవితాలతో
# ఏమిటీ చెలగాటం?

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మహానాడు:
వైద్య విద్యను అభ్యసించాలని కోటి ఆశలు పెట్టుకున్న విద్యార్థుల జీవితాలతో ఏమిటీ చెలగాటం? పక్క రాష్ట్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుంటే.. తెలంగాణలో మాత్రం ఇంకెంత కాలం ఈ సందిగ్ధం రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియకు బ్రేకులు పడటం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనం. విద్యార్థులను ఆగం చేసి.. ఇంకెంత కాలం దీన్ని సాగదీస్తారు? తెలంగాణ బిడ్డలను నాన్ లోకల్స్‌గా మార్చి, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు పెద్దపీట వేసే జీఓ 33 అమలు కోసం కాంగ్రెస్ సర్కారు ఎందుకింత మొండిపట్టు పడుతోంది. మిగతా.. 2లో



జనం గుండె చప్పుడు

# మహానాడు

2


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 15, సెప్టెంబర్ 2024 ||

## వైసీపీ సర్కారు నిలిపివేసిన

# జీతాలు మేం చెల్లించాం..

◆ మంత్రి లోకేష్



అమరావతి, మహానాడు: గత అయిదేళ్ళలో జగన్ సర్కారు నిర్వీర్యం చేసిన ఉన్నత విద్య రంగాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం, కుప్పం ద్రవిడ యూనివర్సిటీ సిబ్బందికి ఏడాది నుంచి జీతాలు నిలిపివేసి రాక్షసానందం పొందారని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ విమర్శించారు. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటన విడుదలైంది. జీతాల విషయాన్ని అక్కడి ఉద్యోగులు నా దృష్టికి తెచ్చిన వెంటనే పెండింగ్ జీతాలు రూ. 2.86 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చాం. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం విద్యా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు.

# కలిసి పని చేద్దాం.. పరిస్థితుల్లో మార్పులు చేద్దాం

**మొదటి పేజీ తరువాయి..**

కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.. వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైన వృత్తి అని, వైద్య సేవలు అందించేవారు పరిమితులకు లోబడి పని చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే లోటుపాటులను అధిగమించేందుకు మార్పు తీసుకురావడంలో వైద్యులు దెబ్బతో కలిసి పనిచేయాలన్నారు. సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా మన బాధ్యతలను మనం నిర్వర్తించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల కాలంలో మూడు శిశుమరణాలు సంభవించడం ఎంతో బాధను కలిగించిందన్నారు. మన నిర్లక్ష్యం వల్ల ఒక్క ప్రాణం కూడా పోవడానికి కారణం కారాదని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు వచ్చే రోగుల పట్ల చిరునవ్వుతో పలకరించి వైద్య సేవలు అందించడం ద్వారా వారిలో నిబ్బరాన్ని మనోధైర్యాన్ని కల్పించగలుగుతామని మంత్రి సత్య కుమార్ తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య విధానం కోసం 30 పాయింట్ ఫార్ములా ప్రకారం వైద్య సేవలు అందించేందుకు నిర్దేశ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం జరిగిందన్నారు. అందుకని భవిష్యత్తులో ఆయా పనులను చేపట్టడం జరిగిందని మంత్రి హామీ ఇచ్చారు.

తొలుత రోటరీ క్లబ్ రాజమండ్రి - రోటరీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఆసుపత్రికి అందచేసిన 10 త్రి సీటర్ ఎయిర్పోర్ట్ వీల్ చైర్స్, 6 ఎస్ఎస్ వీల్ చైర్స్, 6 స్ట్రెచ్చర్స్ లని ఆసుపత్రికి అందజేయడం అభినందనీయం అని పేర్కొన్నారు.రోటరీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పట్టపగలు వెంకట రావు ను మంత్రి అభినందించడం జరిగింది.

వైద్య సేవలు పట్ల రోగులు సంతృప్తి వ్యక్తం చేసినా, అయిన కొన్ని లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. 304 మంది వైద్యులు, సిబ్బంది అవసరం కాగా 180 మంది మాత్రమే ఉన్నారని, మౌలిక వసతులు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి పెట్టి దశల వారీగా కల్పించడం జరుగుతుందని అన్నారు. గత ఐదేళ్ళ కాలంలో రాష్ట్రంలో వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల నేడు ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.

రాజకీయ విమర్శలు తమ వైఖరీ కాదని మంత్రి స్పష్టం చేశారు. నర్సింగ్, ఇతర అనుబంధ ఆసుపత్రుల నుంచి స్పెషలిస్ట్ వైద్యులను తీసుకుని రావడం ద్వారా ప్రతి వారంలో నిర్ణీత సమయాల్లో ఆయా వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకి అందుతున్న వైద్య సేవలు పై సమాచారం తెలుసుకునేందుకు, విద్యార్థులను, స్వచ్ఛంధ సంస్థలు ఆధ్వర్యంలో ఫీడ్ బ్యాక్ తీసుకుని వాటిని పరిష్కారం చేయాలన్నారు.

జిల్లా మంత్రి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఆసుపత్రి నిర్వహణ వ్యవస్థపై, ఇక్కడ వైద్య సేవలు అందించే క్రమంలో. రోగులకు ఎదురవుతున్న సమస్యలు మంత్రి దృష్టికి రావడం జరిగిందన్నారు. వాటిని తిరిగి జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

బయటి వ్యక్తులు ద్వారా రోగులు దోపిడీకి గురవుతున్నరని, ఈ సమస్య పరిష్కారం కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. ఆయా సదుపాయాలు కల్పించిన తదుపరి ప్రజలకి ఏవిధంగా ఇబ్బందులూ లేకుండా చూస్తామన్న హామీ ఇవ్వాలని కోరారు. శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మార్చురీ గదిలో ఫీజర్స్ ప్రవేటు వ్యక్తులు ఏర్పాటు చేసి, అధిక మొత్తంలో డబ్బు లు వసూలు చేసి, రోగులను దోచు కుంటున్నారని, వాటిని నియంత్రించాలన్నారు. ప్రతి వారం 4 నుంచి 5 గంటలు ఆసుపత్రిలో ఉండి ప్రజలకి అందుతున్న ఆరోగ్య సేవలపై పరిశీలించడం ద్వారా మరింత మెరుగైన చికిత్స విధానాలు అందించడం పై దృష్టి పెట్టామని తెలియ చేశారు.

ఈ సమావేశం లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ఎమ్ లక్ష్మీ సూర్యప్రభ ఆసుపత్రికి సంబంధించిన వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందచేశారు. ఏపీఎమ్ఎస్ఐడిసి డివిజనల్ ఇంజనీర్ కృష్ణా రావు వైద్య కళాశాల భవనాలు నిర్మాణం, మౌలిక సదుపాయాలు కల్పించడం, పురోగతి, వచ్చే విద్యా సంవత్సరానికి చేపట్టనున్న పనుల వివరాలను తెలియ చేశారు. అనంతరం మంత్రి వర్యులు వైద్య కళాశాలను పరిశీలించడం జరిగింది

ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు,గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, డా.కామినేని శ్రీనివాస్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ఎమ్ లక్ష్మీ సూర్యప్రభ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా బి. సౌభాగ్య లక్ష్మి, ఇతర వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మజ్లిస్ సహకారంతో మూసీ ప్రక్షాళన

**మొదటి పేజీ తరువాయి..**

కావడం గర్వకారణం. గతంలో హైదరాబాద్‌లో ఒక వైపు ఓవైసీ, మరో వైపు నేను ఎంపీగా ఉన్నాం. అసదుద్దీన్ ఓవైసీ కొన్ని సార్లు కాంగ్రెస్ పై కూడా విమర్శలు చేసేవారు. మంచి ప్రభుత్వాన్ని నడపాలంటే మంచి ప్రతిపక్షం కూడా ఉండాలి. పార్లమెంట్ లో పేదల తరపున మాట్లాడే నేతలు తగ్గిపోయారు.

కార్పొరేట్ రంగంలో, వ్యాపారాల్లో మన వాళ్లు అగ్రగామిగా ఎదుగుతున్నారు. పేదల తరుపున మాట్లాడే నాయకులు క్రమంగా తగ్గిపోతున్నారు. పార్లమెంట్ లో పేదల కోసం మాట్లాడే వారిలో అసదుద్దీన్ ఓవైసీ ఒకరు. ఎన్నికల ముగిసే వరకే రాజకీయాలు. ఆ తరువాత నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోసం అంతా కలిసి పనిచేయాలి.

మజ్లిస్ పార్టీ నుంచి వచ్చే సలహాలు, సూచనలను స్వీకరిస్తున్నాం.అనేక ఏళ్ల నుంచి మూసీ నది మురికి కూపంలా మారింది. మూసీ ప్రక్షాళన కోసం మజ్లిస్ సహకారం తీసుకుంటున్నాం. పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను ఇవ్వనున్నాం. దేశాన్ని రక్షించుకునే బాధ్యత మనందరిది. ఒక మంచి మార్గంలో మనమంతా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. కలిసిమెలిసి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకుపోతాం. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రావు ప్రభుత్వాలను రెండు సార్లు గెలిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా రెండోసారి అవకాశం వస్తుందని నమ్ముతున్న. ఈ పదేళ్ల పాటు పేదల సంక్షేమం కోసం పనిచేస్తాం

# విద్యార్థుల జీవితాలతో ఏమిటీ చెలగాటం?

**మొదటి పేజీ తరువాయి..**

స్థాని కతను నిర్ధారించే విషయాన్ని ప్రభుత్వం ఎందుకింత వివా దాస్పదం చేస్తోంది. రోజురోజుకూ ఇంకా ఎందుకు న్యాయ పరమైన చిక్కుల్లోకి నెడుతోంది ?

తమ పిల్లల్ని డాక్టర్లుగా చూడాలని కలలు కంటున్న వేలాది మంది తల్లిదండ్రుల ఆకాంక్షలను దెబ్బతీసే గొడ్డలిపెట్టు లాంటి నిర్ణయాలను ప్రభుత్వం ఇకనైనా వెనక్కి తీసుకోవాలి. సమైక్య రాష్ట్రంలో 5 కేవలం మెడికల్ కాలేజీలు ఉంటే.. స్వరాష్ట్రంలో 29 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకుని వాటి సంఖ్యను 34కు పెంచుకున్నది ఇందుకేనా ? జిల్లాకో మెడికల్ కాలేజీ నినాదాన్ని బీఆర్ఎస్ హయాంలో నిజం చేస్తే.. కాంగ్రెస్ సర్కారు రాగానే దారుణంగా నీరుగారుస్తోంది.

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఎంబీబీఎస్ ను సీట్లను ఏకంగా 8915కు పెంచుకుని రాష్ట్రాన్ని డాక్టర్ల ఫ్యాక్టరీగా తీర్చిదిద్దితే, ఆ సమున్నత లక్ష్యానికి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడుస్తోంది. నాటి కేసీఆర్ విజన్ కు.. నేటి కాంగ్రెస్ సర్కారు వైఫల్యంతో గ్రహణం పట్టింది.

# వరద బాధితులకు రూ.10 లక్షలు సాయం

◆ మంత్రి లోకేష్‌కు చెక్కులు అందజేత



గుంటూరు, మహానాడు: వరద బాధితుల కోసం పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు పిడుగురాళ్ల మాధవిసూచనలతో గుంటూరుకు చెందిన పీఎస్ఆర్ ఇన్ ఫ్రా అధినేత బి.శ్రీనివాసరావు అండ్ డ్రీమ్స్ ఒలింపియాడ్ స్కూల్ డైరెక్టర్ లక్ష్మీదేవి రూ.5 లక్షలు సాయం ప్రకటించారు. అలాగే, రజక సంఘం కమిటీ తరపున బి.శ్రీనివాస్ రావు రూ. 5 లక్షలు ప్రకటించారు. ఈ మొత్తాన్ని దాతలు శనివారం మంత్రి నారా లోకేష్ కి చెక్కుల రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కినపల్లి బాలయ్య, రాష్ట్ర కార్యదర్శి పోదిలి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి గడ్డం శ్రీనివాస్ రావు, తెలుగుదేశం పార్టీ బీసీ సీనియర్ నాయకులు ఆత్మకూరి బ్రహ్మయ్య, ప్రముఖ లాయర్ వలేటి నాగేశ్వరావు, నాయకులు పాల్గొన్నారు.

# వడ్ల టెండర్లలో రూ.750 కోట్ల కుంభకోణం

**మొదటి పేజీ తరువాయి..**

పాయల్ శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

90 రోజుల్లోగా 35 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను రూ. 7,250 కోట్లు ప్రభుత్వ ఖజానాకు చెల్లించి, మిల్లర్ల దగ్గర నుంచి తీసుకెళ్తామన్న బిడ్డర్లపై ఈరోజు ఇచ్చిన గడువు దాటిపోయినా, ప్రభుత్వం బిడ్డర్లకు కనీస ఫెనాల్టీ ఎందుకు వేయలేకపోయిందని పాయల్ శంకర్ ప్రశ్నించారు. కట్టిన డిపాజిట్ ను ప్రభుత్వం ఎందుకు జప్తు చేయడం లేదని ప్రశ్నించారు. మిల్లర్లంతా ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టి వడ్లు కొనుగోలు చేసిందో, అంత వాళ్ల దగ్గరున్న స్టాక్ కు డబ్బు చెల్లిస్తామన్న కూడా, ప్రభుత్వం ఆ అవకాశం ఇవ్వలేదని శంకర్ వెల్లడించారు.

35 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు టెండర్ పెడితే బిడ్డర్లు 90 రోజుల లోపల రూ. 7,245 కోట్లు బిడ్డర్లు ప్రభుత్వంకు చెల్లించి, వడ్లను తీసుకెళ్లాల్సి ఉండగా... అలా జరగకుండా మిల్లర్ల దగ్గర నుంచి బిడ్డర్లు నేరుగా రూ. 2,230 డబ్బు చెల్లించమని బిడ్డర్లు మిల్లర్లపై ఒత్తిడి చేసి, కొందరు మిల్లర్ల దగ్గర ఇప్పటికే డబ్బులు వసూలు చేశారంటూ మండిపడ్డారు.

అంటే.. క్వింటాలుకు రూ. 227 చొప్పున టన్నుకు రూ. 2,270 బిడ్డర్ మిల్లర్ దగ్గర నుంచి అదనంగా వసూలు చేసినట్లు సంచనల వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ అదనంగా వసూలు చేసిన ఈ డబ్బు ఎక్కడికి వెళ్లిందంటూ ప్రశ్నించారు. 2024-25 ఖరీఫ్ లో దాదాపు 75 లక్షల టన్నుల ధాన్యం వచ్చే అవకాశముందని, అందుకే గోదాంలను ఖాళీ చేసేందుకే టెండర్ల ద్వారా వడ్లు అమ్మినట్లు చెబుతున్న ప్రభుత్వ మాటల్లో చిత్తశుద్ధి లేదని పాయల్ శంకర్ అన్నారు.

బిడ్డర్లు దక్కించుకున్న వ్యక్తులు ఇప్పటివరకు కనీసం 10 లక్షల టన్నుల ధాన్యం కూడా లిఫ్టు చేయలేదని, 2023-24 ఖరీఫ్ లో కొన్న 30 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్, 2023-24 రబీ లో కొన్నటువంటి 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలతో గోదాంలు నిండుగా ఉన్నాయని చెప్పారు. మరి, త్వరలో రాబోయే 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేస్తారని ఆయన నిలదీశారు. ఒకవేళ బిడ్డర్లు వెంటనే మిల్లర్ల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే, రాబోయే పంట మళ్లీ రోడ్డుపాలు అయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే గత సీజన్ లో వర్షానికి రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిసి, రైతులు తీవ్రంగా నష్టపోయారని పాయల్ శంకర్ గుర్తు చేశారు.

క్వింటాలుకు 2007 రూపాయల చొప్పున కొన్న బిడ్డరు.. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు ధర, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ తో కలిపి ధర పెరగనుండటంతో... ఈ వడ్లనే రీసైక్లింగ్ చేసే ప్రమాదముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ అదే జరిగితే అది మరో పెద్ద కుంభకోణానికి దారితీస్తుందని హెచ్చరించారు.

ఇప్పటికే వేలకోట్ల నష్టాల్లో ఉన్న సివిల్ సప్లై కార్పొరేషన్ దాదాపు 55 వేల కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకుపోయిందని ఆయన గుర్తుచేశారు. పారదర్శకత లేని ప్రభుత్వ నిర్ణయాలతో సివిల్ సప్లై కార్పొరేషన్ పూర్తిగా అధ:పాతాళానికి పోవడం ఖాయమని శంకర్ పేర్కొన్నారు.

గత అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలతో సివిల్ సప్లై కార్పొరేషన్ ఉన్న అప్పులు, నష్టాలపై కార్పొరేషన్ అప్పుల్లో కూరుకుపోయి, నష్టాలు చవిచూసిందని బీజేపీ ప్రభుత్వానికి స్పష్టంగా వివరించినప్పటికీ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బీఆర్ఎస్ పంథానే అవలంభించడం బాధాకరమని పాయల్ శంకర్ గుర్తుచేశారు.

చత్తీస్ గఢ్ ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో పారదర్శకత విధానాన్ని అధ్యయనం చేయమని, అదే విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలోనూ కూడా అవలంభించాలని ఆయన డిమాండ్ చేశారు. తద్వారా అప్పుల్లో ఉన్న కార్పొరేషన్, నష్టాల్లో ఉన్న కార్పొరేషన్ ను గట్టెక్కించగలిగే అవకాశం ఉందని చెప్పున్నప్పటికీ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బిజెపి సూచనలను పెడచెవిన పెడుతోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారకపోతే రాబోవు రోజుల్లో మరింత నష్టాలకు దారితీస్తుందని ఆయన హెచ్చరించారు.

మరో నెలరోజుల్లో ఖరీఫ్ పంట చేతికొచ్చే అవకాశం ఉండటంతో గోదాములను ఖాళీ చేయాల్సి ఉందని సూచించారు. అంతేకాకుండా, కోట్లాది రూపాయల విలువైన వడ్లు సంబంధిత మిల్లర్లకు ఇచ్చినప్పుడు ఎటువంటి పూచికత్తు, బ్యాంకు గ్యారంటీ లేకుండా ప్రభుత్వ సొమ్ముతో కొన్న వడ్లను మిల్లర్లకు దారాధత్తం చేస్తున్నదంటూ ప్రభుత్వ తీరుపై శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రూ. 3 కోట్ల విలువ గల మిల్లర్ కు, రూ. 30 కోట్ల విలువ కలిగిన వడ్లను ఇచ్చినప్పుడు సంబంధిత మిల్లర్, తిరిగి ప్రభుత్వానికి బియ్యం ఇయ్యనప్పుడు దానికి బాధ్యత ఎవరిదంటూ శంకర్ నిలదీశారు. లక్ష రూపాయల టెండర్ పెడితే సవాలక్ష కండిషన్లు పెట్టే ప్రభుత్వం.. వేలకోట్ల రూపాయల వడ్లను ప్రైవేటు వ్యక్తులకు ఇస్తున్నపుడు ఎటువంటి గ్యారంటీ లేకుండా ఆ వడ్లను కట్టబెట్టడం ప్రభుత్వ అసమర్థతేనని దుయ్యబట్టారు.

ధాన్యం కొనుగోలు టెండర్లలో పాల్గొన్న బిడ్డర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన 7,250 కోట్లు చెల్లించి, ధాన్యం తీసుకెళ్తే రాష్ట్ర ప్రభుత్వంపై ఇంతటి భారం పడేది కాదంటూ హితవు పలికారు. దీని కారణంగా నేడు ప్రభుత్వం రూ. 54 వేల కోట్లకు గాను సంవత్సరానికి రూ. 3 వేల నుంచి 4 వేల కోట్ల దాకా వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు.

మరోవైపు రాష్ట్రంలో కొందరు బినామీలమీద, గుమాస్తాల మీద, లీజు మిల్లుల పేరుమీద లైసెన్సులు పొంది, తద్వారా కోట్ల రూపాయల వడ్లు తీసుకొని, ప్రభుత్వానికి ఎగ్గొట్టే ప్రయత్నం చేసినా, ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. వడ్లు కొనుగోలు చేసిన మిల్లర్ల ఆస్తుల విలువలు కేవలం లక్షల్లో ఉన్నప్పటికీ.. కోట్లాది రూపాయల సొమ్మును వారి నుంచి ఎలా రికవరీ చేస్తుందని శంకర్ నిలదీశారు.

రాష్ట్రంలో వడ్ల కొనుగోలు టెండర్లలో జరిగిన అవకతవకలపై న్యాయనిపుణులతో లోతుగా చర్చించి, పార్టీ అనుమతితో గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేస్తామని శంకర్ తెలిపారు. ఈ భారీ కుంభకోణంపై సీబీఐ, ఈడీకి ఫిర్యాదు చేయడానికి భారతీయ జనతా పార్టీ నిర్ణయం తీసుకుందని శంకర్ వెల్లడించారు.

ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు సంగప్ప, విఠల్, బిజెపి సీనియర్ నాయకుడు మురళీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్‌లో జగన్ సన్నిహితులకే మళ్లీ 'రెడ్డి' కార్పెట్

**మొదటి పేజీ తరువాయి..**

'బిజినెస్ బంధం' వైనం వెలుగులోకి వచ్చిన తర్వాత.. భుజాలు పుండ్లు పడేలా పార్టీ జెండా మోసిన టీడీపీ సైనికుల మనోభావాలివి!

జగన్ హయాంలో మైనింగ్ లీజుదారుల నుంచి సీనరేజీ వసూళ్లను తన సన్నిహితులు, తన కులానికి చెందిన విశ్వసముద్ర ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఉమ్మడి శ్రీకాళం జిల్లాబీ తెలంగాణ కాంగ్రెస్ మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విజయనగరం, హిల్ సైడ్ ఎస్టేట్స్ ఎల్ఎల్‌పికి కడపబీ సుధాకర ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చిత్తూరుబీ అమిగోస్ మినరల్స్‌కు అన ంతపురంబీ ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్‌కు ఉమ్మడి గుంటూరు జిల్లా అప్పగించారు. వీరిలో దాదాపు అందరూ జగన్‌కు అత్యంత సన్నిహితులే. ఇందులో విశ్వసముద్ర కంపెనీ మినహా.. మిగిలినవారంతా రెడ్డి సామాజికవర్గానికి చెందినవారేనంటున్నారు.

విశ్వసముద్ర కంపెనీ నిర్వహకులు కమ్మ సామాజికవర్గానికి చెందిన నవయుగ కంపెఈ రక్త సంబంధీకులయినప్పటికీ.. కుటుంబంలో వచ్చిన విబేధాలతో ఆ కంపెనీలో కీలక వ్యక్తి బయటకు వచ్చి, కొంతమందితో కలసి ఈ కంపెనీ స్థాపించారు. ఎన్నికల ముందు బెంగుళూరుకు చెందిన ఓ స్వామీజీని ఈ కంపెనీ హెలికాప్టర్‌లోనే జగన్ వద్దకు తీసుకువచ్చారన్న ప్రచారం జరిగింది. అదానీకి కృష్ణపట్నం పోర్టు అప్పగించడంలోనూ, జగన్ ఈయననే అస్త్రంగా సంధించారంటున్నారు. ఆ కంపెనీ స్థాపకుడి తండ్రితో, టీడీపీ రాజగురువుగా భావించుకునే ఓ మీడియా సంస్థ అధిపతికి సత్సంబంధాలున్నాయన్నది బహిరంగమే.

అసలు ప్రైవేట్ కంపెనీలకు లీజుదారుల నుంచి సీనరేజీ వసూలు చేసే బాధ్యత కట్టబెట్టడమే తప్పు. ప్రభుత్వం చేయాల్సిన పనిని జగన్ తన మేలు కోరే కంపెనీలకు ఇవ్వడంపై అప్పట్లో టీడీపీ నేతలు పట్టాభి, జీవీ రెడ్డి, బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ అప్పట్లోనే విరుచుకుపడ్డారు. తాము అధికారంలోకి వస్తే వాటి అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. అసలు సీనరేజీ వసూళ్లు ప్రైవేటు కంపెనీలకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

నిజానికి ప్రైవేటు కంపెనీలు ప్రభుత్వానికి నెలకు 10 నుంచి 15 కోట్లు చెల్లించి టెండరు దక్కించుకుంటాయి. ఆ తర్వాత తమ ఇష్టం వచ్చిన రేట్లకు మైనింగ్ లీజుదారుల నుంచి సీనరేజీ వసూలు చేస్తాయి. జగన్ జమానాలో సీనరేజీ టెండరు దక్కించుకున్న ఈ కంపెనీలు చేసింది అదే. అయితే ప్రభుత్వం మారినప్పటికీ జరుగుతోంది అదే కావడం కూటమి శ్రేణుల ఆశ్చర్యానికి కారణం.

ఈ క్రమంలో జరిగిన ఎన్నికల్లో జగన్ సర్కారు కూలిపోయి, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి సర్కారు ఆవిర్భవించింది. దానితో.. జగన్ సన్నిహిత కంపెనీల భరతం పడతారని పార్టీ శ్రేణులు, నేతలు భావించారు. వాటి అనుమతులు రద్దు చేసి, సీనరేజీ వసూళ్ల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని అంచనా వేశారు. పైగా ఐదేళ్లనాటి సీనరేజీ అవినీతిపై విజిలెన్స్‌తో విచారణ జరిపి, జగన్ సన్నిహిత కంపెనీల తోలు తీస్తుందని తమ్ముళ్లు భ్రమించారు.

అయితే విచిత్రంగా ఆగస్టు 23న మైనింగ్ శాఖ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, డీజీపీకి రాసిన లేఖలో.. మళ్లీ అవే కంపెనీలకు రెండేళ్ల పాటు మైనింగ్, క్వారీ లీజుదారుల నుంచి సీనరేజీ వసూలు చేసే అధికారం కట్టబెడుతున్నట్లు.. లెటర్ నెంబర్ 11399/ ఎంఆర్/ఎస్‌సీసీ/2022 పేరుతో రాసిన లేఖ, వారం తర్వాత బయటకు లీకవడం టీడీపీ శ్రేణుల మనోభావాలు దెబ్బ తీసినట్టయింది.

ప్రధానంగా టీడీపీ సోషల్‌మీడియా సైనికులు ఈ నిర్ణయంతో పూర్తిగా డీలాపడ్డారు. అప్పటికే టీడీపీని సమర్థించే మీడియాలో సైతం.. జగన్ సర్కారులో పెత్తనం అనుభవించి, కార్యకర్తలపై దాడులు చేసి, జైల్లో వేయించిన వారికే పోస్టింగులిస్తున్నారంటూ కథనాలు వెలువడ్డాయి. దానికి ఈ నిర్ణయం తోడవడంతో.. "పైస్థాయిలో ఏదో జరుగుతోంది. అంతా ఒక్కటే. మనం అమాయకంగా పార్టీకి పనిచేశాం" అన్న భావన బలపడేందుకు కారణమయ్యాయి.

పార్టీని అధికారంలోకి రాకుండా కార్యకర్తలు-నేతలపై ఉక్కుపాదం మోపిన జగన్ జమానాలో లబ్ధి పొందిన వారికే.. తాము పోరాడి తెచ్చుకున్న సొంత పార్టీ ప్రభుత్వం, కాంట్రాక్టులు కట్టబెట్టడాన్ని టీడీపీ సోషల్‌మీడియా సైనికులు, క్షేత్రస్థాయిలో పనిచేసే టీడీపీ యోధులు, జగన్ పాలనలో జైళ్లకు వెళ్లిన నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పటికీ ఈ కంపెనీలకు సీనరేజీ వసూళ్ల బాధ్యత , పాతవారికే కొనసాగించడంపై టీడీపీ సోషల్‌మీడియాలో విమర్శల తుపాను కొనసాగడం ప్రస్తావనార్హం.



## పొంగులేటి కంపెనీకి పొంగిపొర్లిన కాంట్రాక్టులు

జగన్ జమానాలో ఒకప్పటి ఖమ్మం వైసీపీ ఎంపీ, ఇప్పుడు తెలంగాణలో సీఎం రేవంత్ స్థాయిలో చక్రం తిప్పుతున్న కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ఓ వెలుగు వెలిగింది. ఇప్పుడు ఆయనే కాంగ్రెస్‌ను జాతీయ స్థాయిలో బతికిస్తున్నారన్న ప్రచారం కూడా లేకపోలేదు. జగన్ హయాంలో ఆయన కంపెనీకి కాంట్రాక్టులు కట్టబెట్టారన్నది బహిరంగమే. సర్కారు ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ, పొంగులేటి కంపెనీకి మాత్రం ఠంచనుగా బిల్లులు చెల్లించేవారన్న వార్తలు వినిపించేవి.

ఈ సీనరేజీ వసూళ్లలో ఆయన కుటుంబానికి చెందిన కంపెనీలు మీసం మెలేశాయి. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ విజయనగరం, చిత్తూరు, హిల్‌సైడ్ ఎస్టేట్స్ కడప జిల్లాలో సీనరేజీ వసూళ్ల కాంట్రాక్టును జగన్ సర్కారు అప్పగించింది. అయితే అప్పట్లో హవా చెలాయించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి చెందిన పీఎల్ఆర్ కంపెనీ.. తన చిత్తూరు జిల్లావరకూ రాఘవకు బదులు, వసూళ్ల వ్యవహారాలను తాను చూసిందన్నది బహిరంగమేనంటున్నారు.

అయితే ఈ కంపెనీలు దేశంలోని జాతీయ బ్యాంకుల నుంచి కాకుండా.. విదేశానికి చెందిన యూరో ఎగ్జిమ్ బ్యాంకు గ్యారెంటీలు సమర్పిస్తామని చెప్పడం గమనార్హం. అసలు దాని విశ్వసనీయత ఏమిటో ఎవరికీ తెలియదు. అయితే దేశీయ బ్యాంకు గ్యారెంటీలనే సమర్పించాలని షరతు విధించడంతో.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్, హిల్‌సైడ్ ఎస్టేట్, అమిగోస్ మినరల్స్ జాతీయ బ్యాంకుల గ్యారెంటీలు సమర్పించేందుకు గడువు కోరినట్లు సమాచారం.

కాగా జగన్ జమానాలో సీనరేజీ కాంట్రాక్టుల కిరీటం పెట్టిన కంపెనీలనే కొనసాగించడం వెనుక.. టీడీపీ-కూటమి సర్కారుకు, రాజగురువుగా భావించుకునే ఓ మీడియా సంస్థ అధినేత చక్రం తిప్పినట్లు పార్టీ వర్గాల్లో బహిరంగంగానే చర్చ జరుగుతుండటం విశేషం. ఈ మొత్తం వ్యవహారంలో.. సదరు మీడియా సంస్థ అధిపతి రాయబారం నడిపి, స్వకార్యం-స్వామికార్యం తీర్చినట్లు కూటమి వర్గాల్లో బహిరంగ చర్చ జరుగుతోంది.

జగన్ అనుకూల కంపెనీలనే తిరిగి కొనసాగించడంతోపాటు... కృష్ణాజిల్లాలోని తన పవర్ ప్రాజెక్టుకు ఎన్ఓసీ, లైవ్ టెలికాస్టు అనుమతులపై సంతకం చేయించుకున్నట్లు కూటమి వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. జగన్ జమానాలో కృష్ణాజిల్లాలోని ఆయన పవర్ ప్రాజెక్టుకు ఎన్ఓసీ రద్దు చేసిన వైనం తెలిసిందే. డీల్‌మేకర్‌గా పేరున్న సదరు 'గంధర్వుడి' వ్యవహారం వల్ల.. పార్టీ శ్రేణుల మనోభావాలతోపాటు, ఆత్మస్థైర్యం దెబ్బతినే ప్రమాదం వచ్చిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

అయితే ఈ మొత్తం వ్యవహారం సీఎం చంద్రబాబుకు తెలియకుండా, అధికార వర్గాల్లోనే నిర్ణయాలు తీసుకున్నారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చివరకు మైనింగ్ శాఖ మంత్రిని సైతం నిమిత్తమాత్రుడిని చేశారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అప్పుల్లో ఉన్న సర్కారును తిరిగి ఆర్థికంగా పరిపుష్ఠం చేసేందుకు బాబు దృష్టి సారిస్తున్న సమయంలో.. పవర్ బ్రోకర్లు రంగంలో దిగి, వ్యవహారాలు చక్కబెడుతున్నారన్న చర్చ కూటమి వర్గాల్లో జరుగుతోంది.

పోనీ ఇంత పైరవీ చేసి, మళ్లీ పాత కంపెనీలకే సీనరేజీ వసూళ్ల బాధ్యతలు పొందిన కంపెనీలేమైనా, కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకువచ్చాయా అంటే అదీ లేదు. ఇప్పటివరకూ వాటి కార్యకలాపాలు ప్రారంభించలేదు. ఫలితంగా ఆ ఏడు జిల్లాల్లో మైనింగ్ తవ్వకాలు, రవాణాపై ప్రభావం చూపిస్తోంది. దీనితో కార్మికుల జీవనోపాధి దెబ్బతింది. అయితే ఈ వ్యవహారం పర్మిట్లు లేకుండా రవాణా చేసే వారికి రాజమార్గంగా మారింది.

నిజానికి ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు నుంచీ, సీనరేజీ కాంట్రాక్టర్లు తమ కార్యకలాపాలు నిలిపివేశారు. ఆ క్రమంలో కొద్దిరోజుల తర్వాత సీనరేజీ వసూళ్లు పాత కంపెనీలకే కొనసాగించాలని, అయితే అవి తమ పాత బకాయిలు చెల్లించాలని, ఆన్‌లైన్ పర్మిట్లు జారీ చేయాలని ప్రభుత్వం నిబంధన విధించింది. అయినా కాంట్రాక్టర్లలో స్పందన లేదు. మళ్లీ ఈనెల మొదటి వారంలో కాంట్రాక్టర్లతో మీటింగు పెట్టి, పర్మిట్లు జారీ చేయాలని ఆదేశించినా అదే పరిస్థితి.

ఈ ఏడు ఉమ్మడి జిల్లాల్లో పాలిషింగ్ యూనిట్లు, గ్రానైట్ క్వారీలు, గ్రానైట్ కటింగ్ యూనిట్లు ఎక్కువగా ఉన్నాయి. అయితే ఈ జిల్లాల్లో మైనింగ్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. జూన్ మొదటివారం నుంచి పర్మిట్ల జారీ నిలిచిపోవడంతో, ఆయా లీజుల్లో తవ్వకాలు నిలిచిపోయాయి. గ్రానైట్ లీజుదారులు తమ ముడిరాయిని ఎగుమతి చేయాలంటే పర్మిట్లు తప్పనసరి కావడం గమనార్హం. దానితో కొనుగోలుదారులు విధిలేక, పక్క రాష్ట్రాలకు వెళుతున్న పరిస్థితి. దీనివల్ల రాష్ట్రానికి రావలసి ఆదాయం కూడా పోవడం మరో ఆందోళనకర అంశం.

పైస్థాయిలో లాబీ చేసి, గత సర్కారులో కంటే అదనపు కప్పం కట్టిన ఈ కంపెనీలేమైనా పాతబకాయిలు చెల్లించారా అంటే అదీ లేదు. ఇవి ఒక్కో జిల్లాకు ప్రతి నెల 15 కోట్ల రూపాయల వరకూ ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. దీనితో తమ వ్యాపారాలు నష్టపోవలసి వస్తోందని లీజుదారులు గగ్గోలు పెడుతున్నారు. తమకే కాకుండా ప్రభుత్వానికి కూడా జీఎస్టీ, పర్మిట్ల వల్ల వచ్చే ఆదాయం పోతోందంటున్నారు.

ఇదిలాఉండగా.. జగన్‌కు అత్యంత సన్నిహితుడైన మహేశ్వర్ రెడ్డికి చెందిన ఏఎంఆర్‌కు చిత్తూరు, విజయనగరం, క డప జిల్లాల సీనరేజీ బాధ్యతలను.. గుంటూరుజిల్లా టెండరు దక్కించుకున్న ఏఎంఆర్ కంపెనీకే కట్టబెట్టడం విశేషం.

ఈ కంపెనీ ఆయా జిల్లాల్లో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

3

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 15, సెప్టెంబర్ 2024 ||



## ఇంత చెత్త స్టేట్‌మెంట్ ఏ మంత్రి ఇచ్చి ఉండరు

- ఇంత దారుణమైన ప్రకటన చేసిన ఆరోగ్య మంత్రి ఏ రాష్ట్రంలో ఉండరు
- మెడికల్ సీట్లు వదులుకోవడం అత్యంత హేయం
- ఏ రాష్ట్రం కూడా మెడికల్ సీట్లు అస్సలు వదులుకోదు
- ఏ ప్రభుత్వమూ ఇంత పనికిమాలిన నిర్ణయం తీసుకోదు
- మెడికల్ సీట్లపై మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు ఆశ్చర్యకరం
- మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ధ్వజం

**పలాస,మహానాడు:**
వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కూటమి ప్రభుత్వం ద్రోహం చేసిందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పులివెందుల మెడికల్ కాలేజీకి సంబంధించి మాట్లాడిన మాటలు విస్మయం కలిగించాయని ఆయన అన్నారు.

ఇందుకు సంబంధించి మీడియాలో వచ్చిన కథనాన్ని ఆయన ప్రస్తావించారు. దేశచరిత్రలో ఇంత దారుణమైన ప్రకటన చేసిన ఆరోగ్యశాఖ మంత్రి ఏ రాష్ట్రంలో ఉండరన్న ఆయన, బ్రిటిషర్ల కాలంలో కూడా ఇంత చెత్త స్టేట్‌మెంట్ ఏ మంత్రి ఇచ్చి ఉండరని ఆగ్రహించారు.

ప్రభుత్వ రంగంలో అదనంగా మెడికల్ సీట్లు వద్దని ఏ రాష్ట్రమైనా అంటుందా? అని మాజీ మంత్రి సూటిగా ప్రశ్నించారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని చెత్త పని ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం చేసిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ బాధ్యత వైద్య విద్య ఎక్కువమందికి అందించేలా ఉండాలి కానీ.. మాకు మెడికల్ సీట్లు వద్దు.. మీరెందుకు ఇచ్చారని కేంద్రాన్ని ప్రశ్నించడం విడ్డూరమని అన్నారు.

కాలేజీల్లో మౌలిక సదుపాయాలు పెంచుకోమని కేంద్రం టైం ఇచ్చి, ఎల్‌వోపీ ఇచ్చి మీరు అండర్ టేకింగ్ లెటర్ ఇస్తే మేం సీట్లు ఇస్తామంటే.. మాకు సీట్లు వద్దన్న ఘనత చంద్రబాబు సర్కార్‌దని ఆక్షేపించారు. దీనిపై మేధావులు, విద్యావంతులు, విద్యార్థి లోకం ఆలోచించాల్సిన అవసరం ఉందని, లక్షలాది తల్లిదండ్రులు కూడా దీనిపై స్పందించాలని సీదిరి అప్పలరాజు స్పష్టం చేశారు.

## విశాఖ కంటైనర్ టర్మినల్‌లో స్వల్ప ప్రమాదం

- వెంటనే అప్రమత్తమైన విశాఖ టెర్మినల్
- త్వరితగతిన చర్యలు చేపట్టిన పోర్టు ఫైర్ సిబ్బంది.. తప్పిన అగ్ని ప్రమాదం
- పొగలు వ్యాప్తి చెందిన కంటైనర్ లోని ఒక బాక్స్‌లో ఉన్న లిథియం బ్యాటరీలు దగ్ధం
- ఘటన జరిగిన వెంటనే ఆరా తీసిన రాష్ట్ర ప్రభుత్వం

**విశాఖపట్నం,మహానాడు:**
బీచ్ రోడ్ లో ఉన్న వీసీటీపీఎల్ లో జరిగిన లిథియం బ్యాటరీ కంటైనర్ లోడ్ ఘటనలో ఎటువంటి ప్రమాదం



చోటు చేసుకోలేదని విశాఖ కంటైనర్ టెర్మినల్ పేర్కొంది. శనివారం మధ్యాహ్నం లిథియం బ్యాటరీ అన్ లోడ్ చేస్తున్న సమయంలో కంటైనర్ లోని ఒక బాక్స్ లో ఒక్కసారిగా పొగలు వ్యాపించడంతో సంబంధిత అధికారులు పోర్ట్ ఫైర్ విభాగాన్ని అప్రమత్తం చేసి, వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టడంతో ప్రమాదం తప్పింది.

మొదట పొగ రావడంతో అప్రమత్తం అయిన సంబంధిత టెర్మినల్ సిబ్బంది ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు.. త్వరితగతిన పోర్టు ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో చర్యలు చేపట్టడంతో ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. ఈ ఘటనతో ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టెర్మినల్ పేర్కొంది.

చైనా నుండి కోల్ కతా వెళ్లాల్సిన కంటైనర్ లోడ్ గత నెల 28న విశాఖకు చేరిందని సంబంధిత అధికారులు తెలిపారు. పోర్టు ఫైర్ సిబ్బంది శాయశక్తుల ప్రయత్నించి ప్రమాదం తప్పించారని అధికారులు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీసి పోర్టు అధికారులను అడిగి వివరాలు తెలుసుకుంది.





## జేపీసీ ముస్లింలకు వ్యతిరేకం కాదు

- వక్ఫ్ బోర్డ్ చట్టం 95 వలన పేద ముస్లింలకు న్యాయం జరగలేదు
- మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌లో వక్ఫ్ భూ బాధితుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి వచ్చిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు, జేపిసి మెంబర్ డీకే అరుణ
- డీకే అరుణతో పాటు పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్
- డీకే అరుణకు వినతి పత్రాలు అందచేసిన బోడుప్పల్ వక్ఫ్ భూ బాధితుల జేపిసి

**మేడ్చల్,మహానాడు:**
"వక్ఫ్ సమస్య అనేది దేశమంతటా ఉంది.వక్ఫ్ బోర్డ్ చట్టం 95 వలన పేద ముస్లింలకు ఎలాంటి న్యాయం జరగలేదు. వక్ఫ్ భూ బాధితులకు న్యాయం చేసేలా పార్లమెంట్లో స్పీకర్ జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ని ఏర్పాటు చేశారు. జేపీసీ ముస్లింలకు వ్యతిరేకం కాదు. కొన్ని పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ కమిటీలో పార్టీలకతీతంగా జేపీసీని ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చే పార్లమెంటు సమావేశాలకి ఈ కమిటీ వక్ఫ్ బాధితుల అభిప్రాయాలను స్పీకర్ ఇవ్వడం జరుగుతుంది " అని బీజేపీ ఎంపీ, జె పి సి సభ్యురాలు డికె అరుణ వ్యాఖ్యానించారు.

ముప్పై సంవత్సరాలకి పైగా అన్ని అనుమతులతో బ్యాంక్ లోన్లతో ఇంటి నిర్మాణాలను చేపట్టి నివసిస్తున్న మాకు ఒక్కసారిగా 2018 లో వక్ఫ్ భూమి అంటూ తమ రిజిస్ట్రేషన్ ఆపడంతో సుమారు 8 వేలకు పైగా కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయని, బోడుప్పల్ వర్ఫ్బ భూ బాధితులు జె పి సి సభ్యురాలు డీకే అరుణకు విన్నవించున్నారు. ఈ సందర్భంగా డికె ఏమన్నారంటే.. బోడుప్పల్ వర్ఫ్బ భూ బాధితుల సమస్యలు వారి కష్టాలు గత 30 సంవత్సరాలుగా ఇంటి నిర్మాణాలు చేపట్టి నివసిస్తున్న వారి సమస్యలను జిపిసి కమిటీ దృష్టికి తీసుకుపోవడం జరుగుతుంది. బోడుప్పల్ భూ బాధితుల సమస్యలు ఎన్నికల సమయంలో పార్టీలకతీతంగా అన్ని పార్టీల వారికి విన్నవించుకున్నారు. వారి సమస్యలు తీర్చడానికి ప్రయత్నిస్తాను. ఎన్నికల సమయంలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి, బోడుప్పల్ వక్ఫ్ భూ బాధితులు వారి సమస్యను చెప్పారు.వారికి అండగా ఉంటానని సిఎం రేవంత్ రెడ్డి మాటివ్వడం జరిగింది. తెలంగాణలో ఇలాంటి సమస్యలు అనేకంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జేపిసికి సలహాలు, సూచనలు తెలంగాణ నుండి పంపివ్వాలని కోరారు.



## ఇంటర్నేషనల్ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడికి మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహాయం

**అస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పాల్గొనేందుకు ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ. 3 లక్షల అందజేత**

**మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన కేళావత్ చరణ్ నాయక్**

**మంగళగిరి టౌన్, సెప్టెంబర్ 14,మహానాడు:**
రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన ఇంటర్నేషనల్ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కేళావత్ చరణ్ నాయక్ అస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో జరగనున్న ఇంటర్నేషనల్ ర్యాంకింగ్ షటిల్ బ్యాండ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు మంత్రి నారా లోకేష్ రూ.3 లక్షలు ఆర్థిక సహాయం చేశారు. కేళావత్ చరణ్ నాయక్ అస్ట్రేలియాలో అక్టోబర్ నెల 16 నుంచి 20 వరకు, న్యూజిలాండ్‌లో అక్టోబర్ నెల 23 నుంచి 26 వరకు జరగనున్న ఇంటర్నేషనల్ ర్యాంకింగ్ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మంత్రి నారా లోకేష్ ను కలిసి రెండు దేశాలలో పాల్గొనడానికి కావలసిన ఆర్థిక సాయం చేయాలని కోరారు. స్పందించిన మంత్రి నారా లోకేష్ ఇంటర్నేషనల్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సాయం అందిస్తామని చరణ్ నాయక్‌కు భరోసా ఇచ్చారు. వెంటనే ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ.3 లక్షలను స్థానిక నాయకుల ద్వారా చరణ్ నాయక్‌కు అందజేయించారు. అడిగిన వెంటనే రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందజేసిన మంత్రి నారా లోకేష్ కు చరణ్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య మాట్లాడుతూ కేళావత్ చరణ్ నాయక్ ఇంటర్నేషనల్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో పాల్గొనడం మంగళగిరి ప్రజలకు గర్వకారణమని అన్నారు. అస్ట్రేలియా, న్యూజిలాండ్ పోటీల్లో రాణించి దేశానికి మంగళగిరికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేష్ మొదటి నుంచి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. గత నెలలో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనేందుకు రూ. 3 లక్షలు సాయం చేయగా ఆమె గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. గ్రామీణ యువతి, యువకుల్లో నైపుణ్యాలను గుర్తించేందుకు మంత్రి నారా లోకేష్ కీడ్రాపోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని రకాల క్రీడలకు అనుకూలంగా ఉండేలా మంగళగిరి, తాడేపల్లిలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసేలా మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు.

ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**భారతదేశ క్రికెట్ అంధుల (బ్లైండ్) మాజీ కెప్టెన్ అర్జున అవార్డు గ్రహీత (2016 నుండి 2024 వరకు భారత బ్లైండ్ క్రికెట్ కెప్టెన్ గా ఉన్నారు. వీరి హయాంలో వరుసగా 5 ప్రపంచ క్రికెట్ కప్ లు సాధించారు) ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి ని మాచర్ల శాసన సభ్యుడు జూలకంటి బ్రహ్మారెడ్డి అభినందించి సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యున్నత అర్జున అవార్డు మాచర్ల కి చెందిన అజయ్ కుమార్ రెడ్డికి రావటం ఎంతో గర్వకారణం అని అజయ్ కుమార్ రెడ్డి స్ఫూర్తిగా క్రీడలలో యువత రాణించాలని తెలిపారు.**





## కియా రాకతో పెరిగిన గ్రామాల ఆర్థిక పురోభివృద్ధి

- చంద్రబాబు సహకారంతో ఈ ప్రాంత రూపురేఖలు మారాయి,ఉపాధి అవకాశాలు పెరిగాయి
- అంగన్వాడి నూతన భవన నిర్మానానికి భూమి పూజ చేసిన మంత్రి సవిత

**పెనుకొండ,మహానాడు:** కియా కంపెనీ రాకతో ప్రత్యక్షంగా,పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి అవకాశాలు.వచ్చాయని మంత్రి సవితమ్మ తెలియచేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండలం దుద్దెబండ పంచాయతీలో కీయా కంపెనీ నుండి సి ఎస్ ఆర్ నిధులతో అంగన్వాడి భవన నిర్మాణం కు మంత్రి సవిత భూమి పూజ చేసిన చేశారు.

అనంతరం అంగన్వాడి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గర్భిణీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కృషితో కీయా ప్రతినిధులు తో సంప్రదింపులు జరిపి కియా కంపెనీ పెనుకొండ తీసుకొచ్చారని వాటి ద్వారా వేలాదిమందికి, ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి పొందగలుగుతున్నారని, గతంలో ఎకరం 10 లక్షల ఉన్న భూమి విలువ ఇప్పుడు రెండు ,మూడు కోట్లు ధర పలుకుతూ ఉందంటే దానికి కారణం చంద్రబాబు నాయుడుని మంత్రి సవిత తెలియజేశారు.

నంతరం రిజర్వాయర్ నుండి గొల్లపల్లి గ్రామం వరకు 1 కోటి 60 లక్షలతో జరుగుతున్న సిసి రోడ్ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి సవిత, అనంతరం జీడిపల్లి రిజర్వాయర్ నుంచి గొల్లపల్లి రిజర్వాయర్‌కు నీరు వస్తుండడంతో జలహారతి చేశారు.

## చెప్పేవి నీతి సూత్రాలు.. చేసేది దౌర్జన్యాలు

- భారతదేశంలో మీడియా స్వేచ్ఛ గురించి విదేశాల్లో రాహుల్ గాంధీ దుష్ప్రచారం
- అదే సమయంలో.. డాలస్‌లో రాహుల్ టీమ్ ద్వారా భారత సంతతి జర్నలిస్టుపై దాడి
- రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరిగినంత మాత్రాన కాంగ్రెస్‌ను జనం విశ్వసించరన్న కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ,మహానాడు:**
విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మాట్లాడే మాటలకు, చేసే చేతలకు సంబంధం ఉండదని మరోసారి నిరూపితమైందని కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి అన్నారు.

విదేశీ గడ్డపై భారతదేశ ప్రజాస్వామ్య విలువలను దిగజార్చేలా, రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడుతున్న రాహుల్ గాంధీ.. సెప్టెంబర్ 7న అమెరికాలోని డాలస్‌లో కాంగ్రెస్ పార్టీ గూండాల ద్వారా జరిగిన దౌర్జన్యకాండపై, అప్రజాస్వామిక చర్యపై మాత్రం ఒక్కమాట కూడా మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు.

రోహిత్ శర్మ అనే ఇండియాటుడే సీనియర్ జర్నలిస్టు.. ఇటీవలి రాహుల్ గాంధీ అమెరికా పర్యటనను కవర్ చేసేందుకు డాలస్ వెళ్లిన సందర్భంలో.. కాంగ్రెస్ పార్టీ విదేశీ వ్యవహారాల ఇంచార్జ్ శామ్ పిట్రోడాను ఇంటర్వ్యూ చేశారు. ఇందులో రాహుల్ విదేశీ పర్యటన, భారత సంతతి ప్రజల స్పందన.. తదితర ప్రశ్నల తర్వాత.. 'అమెరికా చట్టసభ్యులతో చర్చల సందర్భంగా.. బంగ్లాదేశ్‌లో హిందువులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపైనా రాహుల్ స్పందిస్తారా?' అని అడిగారు. దీంతో అక్కడున్న కాంగ్రెస్ నాయకులకు కోపం నశాళానికి అంటింది.

రోహిత్ శర్మను దూషిస్తూ, దౌర్జన్యానికి దిగి ఆయన ఫోన్ లాక్కొని.. మొత్తం ఇంటర్వ్యూ వీడియో డిలీట్ చేసేంతవరకు.. దాదాపు 30 నిమిషాలసేపు దుర్భాషలాడుతూ గదిలో నిర్బంధించారు.

'ఇదీ రాహుల్ గాంధీ, ఆయన సన్నిహిత బృందం.. బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగిన హత్యాకాండపై అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ పార్టీ హిందువుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు అద్దం పడుతోంది. జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు భయపడిన తీరును వెల్లడిస్తోంది. వాస్తవమైన ఓ ప్రశ్నకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్



నాయకులు.. ఈ ప్రశ్న వివాదాస్పదమైనదంటూ ఆ జర్నలిస్టుపై దాడిచేయడం ప్రజాస్వామ్య బద్ధమేనా?' అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

విదేశీ గడ్డపై భారతదేశంలో పాత్రికేయులకు రక్షణ లేకుండా పోయిందని దుష్ప్రచారం చేస్తున్న రాహుల్ గాంధీ.. తన పార్టీ సన్నిహితులు వ్యవహరించిన తీరును ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాహుల్ ఆదేశాలతోనే కాంగ్రెస్ గూండాలు పాత్రికేయుడిపై దౌర్జన్యానికి పాల్పడటం చాలా దుర్మార్గమన్నామని ఆయన విమర్శించారు.

'రాజ్యాంగ పుస్తకాన్ని ఎప్పుడూ చేతిలో పట్టుకుని తిరుగుతూ.. రాజ్యాంగంపైన, ప్రజాస్వామ్యంపై కపట ప్రేమను ప్రదర్శించే రాహుల్.. భారతదేశ పరువు తీయాలనే ఏకైక లక్ష్యంతోనే విదేశీ పర్యటనలు చేయడం నిజం కాదా? నాడు రాహుల్ నాయనమ్మ ఇందిరాగాంధీ దేశ ప్రధానిగా.. ఎమర్జెన్సీ సమయంలో ఏకంగా పత్రికాస్వేచ్ఛను గొంతునులిమి అనేక పత్రికలను నిషేధించి, పత్రికల ఎడిటర్లను, విలేకరులను మీసా చట్టం కింద జైల్లో పెట్టించిన విషయం అందరికీ తెలిసిందే.

సమాధానం చెప్పడం ఇష్టం లేని ప్రశ్నలకు జీర్ణించుకోలేక.. మీడియాను అణచివేసే అలవాటు కాంగ్రెస్ పార్టీ %ణచీూ%లో, ప్రత్యేకంగా.. నెహ్రూ కుటుంబంలో ఉంది' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు హిందువుల రక్షణ గురించి ఆలోచించదని.. ఇప్పుడు బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న హత్యాకాండ, మారణకాండ గురించి ఏ కాంగ్రెస్ నాయకుడూ మాట్లాడటం లేదని కిషన్ రెడ్డి విమర్శించారు.

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మొహమ్మద్ యూనుస్ తో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్లో మాట్లాడి.. బంగ్లాదేశ్ గడ్డపై హిందువులకు భద్రత కల్పించే విషయంలో బంగ్లా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరిన విషయాన్ని కేంద్రమంత్రి గుర్తుచేశారు. ఇదే విషయాన్ని అమెరికా అధ్యక్షుడితో ఇటీవల జరిగిన చర్చల సందర్భంగానూ మోదీ ప్రస్తావించారన్నారు.

హిందువుల రక్షణకు సంబంధించిన ఈ ప్రశ్నను.. రాహుల్ గాంధీ, ఆయన పార్టీ నాయకులు అడ్డుకోవడానికి కారణం.. ఆ పార్టీ హిందూవ్యతిరేక ఆలోచనలే అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. మెజారిటీ ప్రయోజనాల మనోభావాలు అర్థం చేసుకోలేనన్ని రోజులు.. చేతిలో రాజ్యాంగం పట్టుకుని తిరిగినా కాంగ్రెస్ పార్టీని ఎవరూ విశ్వసించరని ఆయన అన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 15, సెప్టెంబర్ 2024 ‖

## రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు

- ఏపీకి రైల్వేశాఖ తీపికబురు

**చిత్తూరు,మహానాడు:**

ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిశారు. చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో ఉన్న పాకాల రైల్వేస్టేషన్ (జంక్షన్)ను అభివృద్ధి చేయడంతో పాటు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఇక్కడ ఏర్పాటు చేయాలని కోరారు. అయితే రైల్వేశాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని.. హామీ ఇచ్చారని ఎంపీ ప్రసాదరావు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నుంచి పాకాల రైల్వేస్టేషన్‌ను ఆధునికీకరించడంతో పాటుగా పరిసర ప్రాంతాల్లో ఎనిమిది లైన్ల రైల్వేలైన్లతో పాటుగా కోచ్ ఫ్యాక్టరీని నిర్మించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.



ఈ నెల 9న దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించిన రైల్వేభద్రతా కమిటీ సమావేశంలో.. పాకాల రైల్వేస్టేషన్‌కు సంబంధించిన పనులకు ఆమోదం లభించిందని తెలిపారు. ఈ మేరకు గుంతకల్ డివిజన్ కార్యాలయానికి ఉత్తర్వులు వచ్చాయని.. త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు.





# విద్యుత్ రంగంలో దేశానికే ఆదర్శం

- 2029-30 వరకు రాష్ట్రంలో 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేస్తాం
- ప్రజల ఆకాంక్షలను చట్టాలుగా మార్చే ప్రభుత్వం మాది
- నాణ్యమైన విద్యుత్‌ను రాష్ట్రంలో సరఫరా చేస్తున్నాం
- సోలార్ పవర్ ద్వారా రాష్ట్రంలోని రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజలకు ఆదాయం సమకూరేలా చర్యలు చేపట్టాం
- బిఆర్ఎస్ నేతలు రుణమాఫీ పై మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉంది
- 2 లక్షల రుణమాఫీ విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కి వేయము
- రైతు బీమా, పంటల బీమాకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది
- భూ నిర్వాసితులకు అత్యంత ప్రాధాన్యమిచ్చి నిధులు మంజూరు
- పెద్దపల్లి జిల్లా ధర్మారం బహిరంగసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**పెద్దపల్లి,మహానాడు:**

2029-30 వరకు రాష్ట్రంలో 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ను ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన పెద్దపల్లి జిల్లా ధర్మారంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదు అన్న వాళ్లకు చెంప దెబ్బ కొట్టిన మాదిరిగా రెప్పపాటులో కూడా కరెంటు కోతలు లేకుండా నాణ్యమైన, నిరంతర విద్యుత్తును రాష్ట్రంలో అందిస్తున్నామని తెలిపారు.

ధర్మారం పరిసర ప్రాంతాల్లో దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మొత్తం 18 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి ఈరోజు చెక్కులు పంపిణీ చేయడం ఆనందకరమైన విషయం అన్నారు. రైతులకు భూమితో విడదీయరాన్ని సంబంధం ఉంటుంది.. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు కట్టడం ఒకటే కాదు.. ప్రాజెక్టుల నిర్మాణానికి భూములు ఇచ్చిన నిర్వాసితులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది అన్నారు. ప్రాజెక్టుల కోసం భూములు ఇచ్చిన వారిని త్యాగధనులుగా గుర్తిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో 25 నుంచి 30 గ్రామాల వరకు పైలట్ పద్ధతిన సాచిరేషన్ మోడ్ లో రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో రైతుల పంపుసెట్లకు సోలార్ పవర్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. పంటలతోపాటు పవర్ తో కూడా కొంత ఆదాయం వచ్చేలా.. రైతులు ఉత్పత్తి చేసిన విద్యుత్తును గ్రిడ్ కు అనుసంధానం చేసి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు.

200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ను సరఫరా చేస్తున్నాం, కొద్ది రోజుల్లో పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ఇళ్లపై సోలార్ ప్యానల్స్ పెట్టి ఇళ్లకు ఉచిత విద్యుత్తును సరఫరా చేయడమే కాకుండా.. అదనపు విద్యుత్తును గ్రిడ్ కు అనుసంధానం చేసి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.

విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ విషయంలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలుపుతామన్నారు. గత పాలకులు మూలన పడేసిన రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్ ను సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పదివేల కోట్ల పెట్టుబడితో.. 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం తో త్వరలోనే రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్ కు భూమి పూజ చేయనున్నట్టు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, రైతుల కోసం పనిచేస్తుందన్నారు. రైతు రుణమాఫీ కోసం 15 రోజుల వ్యవధిలోనే 18 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది అన్నారు. దేశ చరిత్రలోనే ఈ సాహసం ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేదన్నారు.

రెండు లక్షల రుణమాఫీ విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కు వేయమని అన్నారు. అవసరమైతే రెండు లక్షలకు పైగా ఋణం ఉన్న రైతులు ఆ పై మొత్తాన్ని కట్టుకుంటే, రెండు లక్షల రుణమాఫీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గత పాలకులకు ఐదేళ్లు కాదు .. పదేళ్లు పాటు అధికారం ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ చేయలేదు. వారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ గురించి మాట్లాడడం అంటే దయ్యాలు వేదాలు వల్లించడమే అన్నారు.

మా ప్రభుత్వం రైతుల కోసం రుణమాఫీ కే పరిమితం కావడం లేదు.. రైతు బీమా, పంటల బీమా పథకాలను ఆచరణలోకి తెస్తుందన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారి పక్షాన ప్రభుత్వమే బీమా సొమ్ము చెల్లిస్తుంది అన్నారు. ప్రకృతి వైపరీత్యం సంభవించి పంట నష్టం జరిగితే.. రైతును కంటికి రెప్పలా కాపాడుకునేందుకు, ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని చేపట్టిందన్నారు. రైతుల పక్షాన పంటల బీమా ప్రీమియం డబ్బులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది అన్నారు.

పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు కావాలని పాదయాత్ర సమయంలో అడిగారు తాజా బడ్జెట్లో ఆ ప్రాజెక్టుకు చోటు కల్పించినట్టు తెలిపారు. మందల వాగు- ఎల్లంపల్లి మధ్య ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేయడానికి సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కోరారు. ఆ సబ్ స్టేషన్ ను వెంటనే మంజూరు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే లక్ష్మణ్ కోరిక మేరకు నియోజకవర్గంలోని మేడారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో సోలార్ పవర్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.

నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలం చూపించి నందున స్థానికంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు అన్నారు. పెద్దపల్లి, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గాల్లో 31.69 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 5 సబ్ స్టేషన్ లకు శనివారం డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.

## చిత్తూరు జిల్లాలో మరో ఘోర ప్రమాదం

- బంగారు పాళ్యం పై ఓవర్‌పై టైరు పేలి ఇన్నోవా పల్టీ
- కారు నుజ్జు నుజ్జు .. ఇద్దరు అక్కడికక్కడే మృతి
- మరో అయిదుగురికి తీవ్ర గాయాలు
- కోలార్ ఆసుపత్రికి క్షతగాత్రుల తరలింపు

**చిత్తూరు,మహానాడు:**

మొగిలిఘాట్‌లో ఆర్టీసీ బస్సును లారీ ల రూపంలో ఎనిమిది మందిని పొట్టన పెట్టుకున్న టెర్రిఫిక్ ఘటన జరిగి ఇరవై నాలుగు గంటలు గడవక ముందే… చిత్తూరు జిల్లా బంగారు పాళ్యం సమీపంలో రోడ్డు రక్తసికత్తమైంది.

ఈ దుర్ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. మరో అయిదుగురు గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. బెంగళూరు నుంచి తిరుపతికి దైవ దర్శనానికి బెంగళూరు దొడ్డ బల్లాపుర నుంచి ఒక ఫ్యామిలీ శనివారం వేకువ ఝూమున బయలు దేరింది. ఉదయం ఏడున్నర గంటల ప్రాంతంలో బంగారు పాళ్యం చేరుకుంది. ఈ కుటుంబం ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు టైరు అకస్మాత్తుగా పేలింది.

అంతే బంగారుపాళ్యం పై ఓవర్ బ్రిడ్జిపై ఈ కారు అదుతప్పింది. పల్టీలు కొట్టింది. కారు నుజ్జు నుజ్జు అయ్యింది. బెంగళూరుకి చెందిన గంగయ్య (56), లక్ష్మీ (35) అక్కడికక్కడే మృతి చెందారు. శ్రీనివాస మూర్తి ( 51), సుచిత్ర (48), ఉష (32), ధరణి (22) గాయపడ్డారు. ప్రమాద సమాచారం తెలియగానే



బంగారుపాళ్యం ఎమ్మార్వో బాబు రాజేంద్రప్రసాద్, బంగారుపాళ్యం సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాంభూపాల్ ప్రమాద స్థలికి చేరుకున్నారు.

మృతదేహాలను బంగారుపాళ్యం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను బంగారుపాళ్యం ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేసి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడానికి పోలీసులు సిద్ధమయ్యారు. తాము కోలారు ఆసుపత్రికి వెళ్తామని అన్నారు. దీంతో క్షతగాత్రులను అంబులెన్స్‌లో కోలారుకు పంపారు.



- జాబ్ మేళాలో 38 కంపెనీల ప్రాతినిధ్యం
- కోవూరు యువత కోసం జాబ్ మేళా నిరంతర ప్రక్రియ
- కోవూరు నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ హబ్ గా మారుస్తా
- విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

### ప్రతి ఒక్కరికి జాబ్ రావాలని
# ఆశీర్వదిస్తున్నా..

**కోవూరు,మహానాడు:**


నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన మెగా సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సందర్భంగా నా వెంట నడిచి తొలి ఓటు తనకే వేసి తన విజయానికి కృషి చేసిన యువతకు అండగా వుండాలన్న ఉద్దేశంతో ఈ జాబ్ మేళ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నిరంతరం కొనసాగు తుందన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఒప్పించి కోవూరు ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్ గా మారుస్తానన్నారు . కోవూరు ప్రాంత యువతకు ఉపాధి కల్పనకు ముందుకొచ్చి జాబ్ మేళాలో భాగస్వాములైన వివిధ కంపెనీ ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకు శిక్షణ యిస్తామన్నారు.



ఆశించిన దానికన్నా ఎక్కువ మంది జాబ్ మేళా రావడం నిరుద్యోగ సమస్య త్రీవతకు అద్దం పడుతుందన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశం రాని వారు నిరుత్సాహ పదాల్సిన అవసరం లేదని విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా ప్రక్రియ

ఈ కార్యక్రమంలో జాబ్ మేళా కాన్సెల్టెంట్ సి ఇ ఒ అనూష, శ్రీసిటి సి ఇ ఒ శ్రీనివాసులు రెడ్డి, టాటా స్ట్రైక్ ప్రతినిధి గణేష్, టెక్ మహేంద్ర హెచ్ ఆర్ జగన్, ట్యాగ్ ప్రతినిధి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.





### అదే జిత్వానీ.. అదే ఎస్ఐ..
# బట్ గవర్నమెంట్ ఛేంజ్

- జోగి రమేష్ అండతో పాతుకుపోయిన ఎస్ఐ పాపారావు
- ప్రభుత్వం మారినా ఇంకా ఆయనే కొనసాగింపు?
- ఇదేం పాలనంటూ టీడీపీ సోషల్‌మీడియా దళం ఫైర్
- దీనికోసమే ఐదేళ్లూ పోరాడిందని ఆవేదన
- ఎస్, సీఐల పోస్టింగు వడపోత పనితనం ఇదేనానంటూ ప్రశ్నల వర్షం

**(సుబ్బు)**

ఆయన ఇబ్రహీంపట్నం ఎస్ఐ పాపారావు. చాలా ఏళ్ల నుంచి అక్కడే పాతుకుపోయారు. వైసీపీ పాలనలో టీడీపీ అధినేత చంద్రబాబునాయడు ఇంటిపై దాడి చేసినందుకు, మంత్రి పదవి బహుమతిగా పొందిన జోగి రమేష్ కళ్లలో ఆనందం కోసం.. జోగి సారు మెప్పు కోసం, అడ్డమైన పనులన్నీ చే సిన అధికారి అన్న ఘనకీర్తి ఆయన సొంతం.

ముంబయి నటి జిత్వానీ కుటుంబాన్ని అక్కడి నుంచి చెరబట్టి, ఇక్కడకు తీసుకువచ్చిన వ్యవహారంలో ఆయన పాత్ర కూడా పెద్దదేనట. ఆ విషయం ఎవరో కాదు. స్వయంగా బాధితురాలు జిత్వానీనే.. సీఐ అదే ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్‌లో అందరి ఎదుటే చెప్పి ఘొల్లుమంది. అసలు అధికారం మారినా తనను వేధించిన సదరు పాపారావు సారు, ఇంకా అదే పోలీసుస్టేషన్ చూరు పట్టుకుని వేళ్లాడుతుండటమే ఆమెను ఆశ్చర్యపరిచిందట. పాపం జిత్వానీకి ఆంధ్రా పాలిటిక్సు ఇంకా అర్ధమైనట్లు లేదు.ఆ ఘటనలో పాపారావు తనకు చేసిన అవమానం తలచుకున్న జిత్వానీ.. ఆ సీట్లో కూర్చున్న అక్కడ ఆయనను చూడటంతో ఆగ్రహం కట్టలు తెగిందన్నమాట.

దానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, టీడీపీ సోషల్‌మీడియా సోల్జర్స్ పాలనాతీరుపై పెదవి విరుస్తూ పోస్టింగులు పెడుతున్నారు. “ప్రభుత్వం మారి మూడునెలలయింది. ఇంకా జోగి రమేష్ మనిషి పాపారావును అక్కడే ఎలా కంటిన్యూ చేస్తున్నారు? సీఐ,ఎస్ఐల వడపోతలో మీ పనితనం ఏమైంది? ఎమ్మెల్యేలకు బదులు మీరే సొంతంగా కసరత్తు చేసి పోస్టింగులు ఇస్తున్నారు కదా? మరి పాపారావు ఘనత మీకు తెలియదా? ఆయన జోగి రమేష్ అండతోనే ఏళ్ల తరబడి అక్కడే పనిచేస్తున్న సమాచారం మీ టీములకు తెలియదా? ఇలాంటి చర్యలతో కార్యకర్తల్లో సమరోత్సాహం నీరుగారిపోదా? ఇందుకోసమేనా మేం ఐదేళ్లు ఆ రాక్షసుడిపై యుద్ధం చేసి కేసులు పెట్టించుకుంది? ఇక నయినా మారండి సార్” అంటూ టీడీపీ సోషల్ మీడియా సోల్జర్స్ నాయకత్వానికి కామెంట్ల రూపంలో తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇంతకూ అక్కడేం జరిగిందంటే… ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్‌లో సినీనటి జిత్వాని ఎస్.ఐ పాపారావును చూడగానే.. ఆరోజు చాలా చేసావ్. వాటిని నేను మర్చిపోలేదు. మీ స్టేషన్లో మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా? ఇప్పటికీ ఇక్కడే ఉన్నారా? అని ప్రశ్నించారు. దీనితో పోలీసులు ఏమీ మాట్లాడలేని పరిస్థితి..ఆ చిత్రమే ఈ ‘చిత్రం’.

శుక్రవారం ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో ఎస్సై పాపారావుని చూడగానే జిత్వానిలో ఆవేదనతో ఒక్కసారిగా బైటకు వచ్చింది. వైసీపీ ప్రభుత్వంలో ముంబాయి నుంచి ఆమెను ఇబ్రహీంపట్నం స్టేషన్‌కు తీసుకు వచ్చిన సమయంలో, ఒక్కో పోలీసు అధికారి సిబ్బంది ఆమె పట్ల వ్యవహరించిన తీరు, కళ్ళ ముందు మొదలాడింది. అక్కడే ఎస్.ఐ పాపారావు కనపడటంతో ఆమె అతన్ని చూసి ఆవేదన చెంది మాట్లాడింది

ఈ స్టేషన్లో గత ఐదేళ్లుగా పాపారావు, అప్పటి మంత్రి జోగి రమేష్ అండతో విధులు నిర్వహిస్తూనే ఉన్నారనే విమర్శలు ఉన్నాయి.



# ఏదో జరుగుతోంది..!


**న్యూఢిల్లీ, మహానాడు**

ఏదో భారీ ప్లానింగ్ జరుగుతోంది! ఈమె వివాదాస్పద అమేరికా నాయకురాలు ఇల్హాన్ ఒమర్, ఆ మధ్య పాక్ ఆక్రమిత కాశ్మీర్లో పర్యటించి భారత్ వ్యతిరేక స్వరాన్ని వినిపించింది. బైడెన్ అడ్మినిస్ట్రేషన్ బంగ్లాదేశ్ తరహాలో మన భారత దేశ అంతర్గత విషయాల్లో ఈమధ్య బాహాటంగా జోక్యం చేస్కుంటున్న తరుణంలో అమేరికా దేశంలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ కొందరు డెమోక్రాట్ పార్టీకి చెందిన నాయకులను, ఇతర ప్రముఖులను రహస్యంగా కలిసి చర్చిస్తున్న సందర్భంగా ఈ ఇల్హాన్ ఒమర్ లాంటి వాళ్లని సైతం కలవడం వెనుక ఏదో భారీ స్కెచ్ వేస్తున్నారు అనేది అర్థమౌతోంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 15, సెప్టెంబర్ 2024 ‖

## అతిసారంతో ముగ్గురు మృత్యువాత పడడంపై స్పందించిన ప్రభుత్వం

- అధికారులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితి తెలుసుకున్న సీఎం



**అమరావతి,మహానాడు:**
నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో అతిసారం కారణంగా ముగ్గురు మృతిచెందారన్న సమాచారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఘటనపై అధికారులతో మాట్లాడారు. మరణాలు జరిగిన ప్రాంతంలో ప్రజల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఘటనకు గల కారణాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోరారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించే ఏర్పాటు చేయడంతో పాటు.... అవసరాన్ని బట్టి ఆ ప్రాంతంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సూచించారు. అతిసారం ప్రబలిన అభ్యుదయ కాలనీలో పరిస్థితులను ఎప్పటికప్పుడు వైద్యాధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.



### గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే
## నగరానికి వరద

- కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ

**విజయవాడ,మహానాడు:**
గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బుడమేరుకు పడిన గండ్లను పూడ్చకపోవడం వల్లనే ఇప్పుడు బుడమేరు నీరు ఇళ్ళలోకి వచ్చిందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుడమేరుకు పడిన గండ్లు అన్ని పూడ్చించారని ఆమె చెప్పారు.

తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ ఫిటింగేల్పేట చర్చిలో వరద బాధితులకు సహాయం చేసే కార్యక్రమం జరిగింది. కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ హజరై బాధితులకు సహాయాన్ని అందచేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ కృష్ణానదికి, బుడమేరుకు వరద రావడం గత ప్రభుత్వ వైఫల్యాల వల్లనే జరిగిందన్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని సహాయం చేయడమే కాకుండా వారికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అండగా నిలబడ్డారని చెప్పారు.

వరద బాధితులకు సహాయ కార్యక్రమాలు చేయడమే కాకుండా రహదారులపై వరద నీరు తగ్గిన తర్వాత ఇంటి పరిసరాల్లో, సెల్లార్లో నిల్వ ఉన్న నీటిని కూడా ప్రభుత్వమే తొలగించిన దాఖలాలు ఎక్కడా లేవన్నారు. వరద బాధితులకు చెందిన పాడైన ఎలక్ట్రికల్ సామాగ్రిని సైతం రిపేరు చేయించేలా తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు.

ప్రభుత్వం చేస్తున్న సహాయ కార్యక్రమాలకు తోడుగా దాతలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలబడటం సంతోషించదగిన విషయమన్నారు. వరద బాధితులకు కొమ్మినేని వాణి-వేణు, కొత్తపల్లి నాగ మౌనికలు 200 కుటుంబాలకు దుప్పట్లు, కండువాలు, చీరలు, లుంగీలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

## కొత్త పింఛన్ల మంజూరుకు ఏర్పాట్లు

**విజయవాడ,మహానాడు:**
రాష్ట్రంలో కొత్త పింఛన్ల మంజూరుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎంతో కాలంగా కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్న వారికి కూటమి సర్కార్ శుభవార్త చెప్పింది. కొత్త పెన్షన్లపై కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్లో అర్హులైనవారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించినట్లు సమాచారం.




గత ప్రభుత్వంలో పింఛన్లు రద్దైన వారి నుంచి భారీగా ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి వాస్తవాలు గుర్తించింది. దరఖాస్తులు స్వీకరించిన 60 రోజుల్లోగా కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మంది వివిధ కేటగిరీల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందుకుంటున్నారు. అయితే వీరిలో 8 లక్షల మంది దివ్యాంగ పెన్షన్లు అందుకుంటున్నారు.

## మృతుల కుటుంబాలను వెంటనే ఆదుకుంటున్న ప్రభుత్వం

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్
- మృతుని కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థికసాయం అందజేత

**జి.కొండూరు,(గంగినేని),మహానాడు:**
వరద ముంపు బారిన పడి మృతి చెందిన బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకుంటుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.



జి.కొండూరు మండలం గంగినేనిపాలెం గ్రామానికి చెందిన నన్నేబోయిన వెంకటేశ్వరరావు (42) అదే గ్రామంలో వాగులో వరదముంపునకు గురై గోడ నానిపోవడంతో ఆయన మీద పడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5లక్షల ఆర్థిక సాయాన్ని మంజూరు చేయించారు.

గంగినేని గ్రామంలో మృతుని నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఈ సాయాన్ని చెక్కు రూపంలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి ఆయన పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.




### మడకశిర ప్రాంతంలో
## భారీ పరిశ్రమలు

- కేంద్ర మంత్రి హెచ్. డి. కుమారస్వామి హామీ
- కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్. డి. కుమారస్వామి ని బెంగుళూరులోని జె.డి.ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసిన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**బెంగుళూరు,మహానాడు:**
వెనుకబడిన మడకశిర నియోజక వర్గం అభివృద్ధి పథంలో నడవాలంటే, వలసలు నివారించి, నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పించేలా సహకరించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్. డి.కుమారస్వామిని మడకశిర



ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కోరారు.

మడకశిర మండలం ఆర్.అనంతపురం వద్ద ఇప్పటికే ప్రభుత్వం సేకరించి ఎపిఐఐసి ఆధ్వర్యంలో ఉన్న 1600 ఎకరాల పారిశ్రామిక వాడలో భారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని హెచ్.డి. కుమారస్వామిని కోరారు.

అగళి మండలం, గాయత్రీ కాలనీ వద్ద అందుబాటులో ఉన్న 3000 ఎకరాల ప్రభుత్వ భూమిలో కూడా భారీ పరిశ్రమలు నెలకొల్పి, మడకశిర నియోజక వర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించాలని కోరారు

కుంచిటిగ వక్కలిగ, వీరశైవ లింగాయత్, మరియు సాదర కులస్తులను కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చాలని, ఎన్నో ఏళ్లుగా వాల్మీకి కులస్తులకు కలగా నిలిచిపోయిన ఎస్టీ జాబితాలో పునరుద్ధరణకు



తోడ్పాటు అందించాలని కోరారు. కేంద్ర మంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందిస్తూ... వీలైనంత త్వరలో మడకశిర ప్రాంతంలో భారీ పరిశ్రమలు స్థాపించేందుకు చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం మాజీ ప్రధాన మంత్రి, దేవేగౌడని కలిసి వారి ఆశీస్సులు పొందారు.

ఈ కార్యక్రమంలో కర్ణాటక చిక్క నాయకనహళ్లి ఎమ్మెల్యే సి బి సురేష్ బాబు , పావగడ మాజీ ఎమ్మెల్యే తిమ్మ రాయప్ప, సిరా అభ్యర్థి ఉగ్రేష్ గౌడ, తుమకూరు జిల్లా జెడిఎస్ అధ్యక్షులు అంజినప్ప,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , మడకశిర నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## నందివాడ మండలంలో మెరుగైన పరిహారం

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- ముంపు గ్రామాల పరిధిలోని పాడి రైతులకు పశుగ్రాసాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నందివాడ, మహానాడు:**
నందివాడ మండల పరిధిలోని వరద ముంపు గ్రామాల్లో బాధిత కుటుంబాలకు మెరుగైన పరిహారం అందించేలా అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. వరద ప్రభావంతో ఏర్పడిన గడ్డి కొరత కారణంగా, మండలంలోని పాడి రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న 5.5 మెట్రిక్ టన్నుల పశుగ్రాస పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చిన లింగాల గ్రామంలో శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా పెద్ద లింగాల, చిన్న లింగాల, చేదుర్తిపాడు, ఓద్దుల మెరక, అరిపిరాల, ఇలపర్రు గ్రామాల పరిధిలోని పాడి రైతులకు 220 పశుగ్రాస బస్తాలను ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి, తాతినేని మురళి, కలపాల భద్రరావు, గగ్గా రామారావు, నాగరాజు, కుంటం రాజు, దాసం రాంబాబు, యలమంచిలి సతీష్, కాకరాల సురేష్, అట్లూరి వెంకటరమణ, పశుసంవర్ధక శాఖ అధికారులు, పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

### అమెరికన్ ఆసుపత్రి దగ్గర
## యు టర్న్ ఉండేలా చూస్తా

- జాతీయ రహదారిపై యు టర్న్ ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**విజయవాడ,మహానాడు:**
కృష్ణలంక అమెరికన్ ఆసుపత్రి దగ్గర మూసివేసిన యుటర్ను తెరిపించేలా నేషనల్ హైవే, మున్సిపల్, పోలీస్, ఆర్టీఏ అధికారులతో తాను మాట్లాడతానని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు.

శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గం 20వ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారిపై అమెరికన్ ఆసుపత్రి దగ్గర ఉన్న యుటర్ను ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ట్రాఫిక్ ఏసీపీ ఎస్.ఆరవంశీధర్, రోడ్డు ట్రాన్స్పోర్ట్ మోటార్ వీలర్ ఇన్సిపెక్టర్ డీవీ. రమణతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేందుకు, ప్రమాదాలు జరగకుండా నేషనల్ హైవే అధికారులు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం వల్లనే నగరాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కృష్ణలంక అంటే లంక మాదిరిగా ఒక వైపున కృష్ణానది, మరో వైపున జాతీయ రహదారి ఉన్నాయని, వాటిని దాటే సమయంలో చాలా జాగ్రతుల వహించాలన్నారు.

అమెరికన్ ఆసుపత్రి దగ్గర ఉన్న యు టర్ను మూసి వేయడం వల్ల కృష్ణలంక వాసులు చాలా దూరం వెళ్ళి తిరిగి రావాల్సిన వస్తోందన్నారు. యు టర్న్ మూసి వేయడం రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఇప్పటి వరకు ఇక్కడ ప్రమాదాలు జరగలేదని, ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తచర్యల్లో భాగంగా ఇక్కడ



యు టర్ను మూసి వేశారని చెప్పారు.

అమెరికన్ ఆసుపత్రి దగ్గర ఉన్న వంతెన విస్తరించడంతో పాటుగా రోడ్డు విస్తరించడం వల్ల ప్రమాదాలు జరగకుండా చూడవచ్చునని చెప్పారు. స్థానికులు ఇక్కడ రోడ్డు దాటే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అప్పుడే ప్రమాదాలు జరగకుండా చూడగలమని చెప్పారు.

జాతీయ రహదారిపై భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని అందువల్ల భారీ వాహనాలు వచ్చేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. రోడ్డు విస్తరణ గురించి అధికారులతో కమీషనర్తో మాట్లాడతానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ప్రజల కోరిక మేరకు ఇక్కడ యుటర్న్ ఉండేలా అధికారులతో తాను మాట్లాడతానని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ తెదేపా అధ్యక్షులు మోటేపల్లి చిన్నా, కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, అడపా శేషు, గొరిపర్తి నామేశ్వరరావు, గుద్దటి జయకుమార్, కొడాలి సాయిబాబు, చింత వెంకటేశ్వరరావు, గోగుల రమేష్, వేముల దుర్గారావు, పలిశెట్టి అన్నారావు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు అధైర్య పడవద్దు

- కూసుమంచి మండలంలో విస్తృతంగా పర్యటించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కూసుమంచి,మహానాడు:**
హాట్యా తండా వద్ద తెగిన నాగార్జున సాగర్ కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులు ఎవరూ అధైర్య పడవద్దు.ప్రభుత్వం వారిని అన్ని రకాలుగా ఆదుకుంటుంది.


వరదలకు దెబ్బతిన్న విద్యుత్ లైన్లను అధికారులు పునరుద్ధరిస్తున్నారు.

దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు కూడా వెంటనే పూర్తి చేయిస్తాం. వరద ప్రభావిత గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా అధికారులు పారిశుధ్య పనులు చేపట్టాలి.

## కేదార్నాథ్ యాత్రలో చిక్కుకున్న తెలుగు యాత్రికులు

- నిజామాబాద్, విజయనగరం యాత్రికులు అక్కడే

**కేదార్నాథ్, మహానాడు:**
కేదార్నాథ్లో తెలుగు యాత్రికులు చిక్కుకున్నారు. ఈ నెల 11 నుంచి వారు అక్కడే ఉండిపోయారు. ఏపీ, తెలంగాణ నుంచి సదరన్ ట్రావెల్స్ ద్వారా 18 మంది వెళ్లారు. కేదార్నాథ్ దర్శనం తర్వాత 14మంది తిరుగు ప్రయాణ



మయ్యారు. వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడటంతో కేదార్నాథ్,బద్రీనాథ్ కు రాకపోకలు నిలిచిపోయాయి. రెండురోజులుగా నిజామాబాద్, విజయనగరం యాత్రికులు అక్కడే చిక్కుకు పోయారు. కేదార్నాథ్ దర్శనం అనంతరం వీరంతా బద్రీనాథ్ దర్శనానికి వెళ్లాలనుకున్నారు.

## ఆధార్ ఉచిత గడువు మరోసారి పొడిగింపు

- యుఐడిఏఐ మరో అవకాశం

**న్యూఢిల్లీ, మహానాడు:**
ఆధార్ ఉచితంగా అప్డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు నేటితో ముగియనుంది ఈ నేపథ్యంలో ఈ గడువును మరోమారు పెంచుతున్నట్లు




యుఐడిఏఐ ప్రకటించింది. 2024 సెప్టెంబర్ 14తో గడువు ముగియనుండగా, 2024 డిసెంబర్ 14 వరకు పెంచుతున్నట్లు వెల్లడించింది. దీంతో ఆధార్ కార్డులో చిరునామా మార్పులు చేసు కోవాలను కొనేవారు వెంటనే ఆన్లైన్లో ఉచితంగా అప్డేట్ చేసుకోవచ్చు.

## విద్యార్థుల హాజరును బోర్డుపై నమోదు

- స్కూళ్లకు ఏపీ విద్యాశాఖ ఆదేశాలు

**విజయవాడ, మహానాడు:** పాఠశాలల్లో ప్రతి తరగతి గదిలోనూ విద్యార్థుల హాజరును బోర్డుపై నమోదు చేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ (సమన్వయం) పార్వతి ఆదేశాలు జారీ చేశారు. బ్లాక్ బోర్డుపై కుడివైపున మొత్తం ఎంతమంది విద్యార్థులు. ఎంతమంది హాజరయ్యారు అనే వివరాలు ప్రదర్శించాలనిసూచించారు. ప్రైవేటుబడులతోపాటు అన్ని యాజ మాన్యాలు దీన్ని అనుసరించాలని ఆదేశించారు.



**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ దవలప్మెంట్ మంత్రి పొంగురి నారాయణని విజయవాడలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యుడు మాజీ మంత్రి, కన్నా లక్ష్మీనారాయణ.**

జనం గుండె చప్పుడు
మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 15, సెప్టెంబర్ 2024 ||

# కౌలు చెల్లింపు కోసం నిధులు కేటాయించటం హర్షణీయం

**రాజధాని అమరావతి జేఏసీ సమాఖ్య అధ్యక్షులు మాదల శ్రీనివాస్**

**అమరావతి,మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు పెండింగ్‌లో ఉన్న వార్షిక కౌలును చెల్లించాలని నిర్ణయించిన ప్రభుత్వానికి రాజధాని అమరావతి ఐక్యకార్యాచరణ సమితి ధన్యవాదాలు తెలిపింది. రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపింది.

కౌలు నిమిత్తం ప్రభుత్వం ఓటాన్ ఎకౌంట్‌లో కేటాయించిన బడ్జెట్ రూ.400 కోట్ల నిధులను సీఆర్డీఏకి విడుదల చేస్తూ ఆదేశాలిచ్చిన ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసింది. కౌలు రైతులకు ఉన్న బకాయిలు సైతం ప్రభుత్వం వీలైనంత త్వరలో విడుదల చేయాలని రాజధాని అమరావతి జేఏసీ సభ్యులు అమరావతి రాజధాని రైతు సమీకరణ సమాఖ్య అధ్యక్షులు మాదల శ్రీనివాస్ కోరారు.



# తొలి తెలుగు ఆది కవయిత్రి మొల్ల

- తెలుగుజాతి గర్వించే రచయిత్రి మొల్ల
- మొల్లను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులు చదవాలి
- నన్నయ్య ఆది కవి అయితే మొల్ల ఆది కవయిత్రి
- తెలుగు సాహిత్య చరిత్రలో మొల్లకు ప్రత్యేక స్థానం
- అచ్చ తెలుగు పదాలతో రామాయణం రచించిన మొదటి కవయిత్రి మొల్ల
- ప్రతి ఒక్కరూ మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి
- చేతివృత్తులు, కులవృత్తులను కాపాడుకోవాలి
- రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భశాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ,మహానాడు:**
మహా కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ(మొల్ల) తొలి తెలుగు కవయిత్రి అని రాష్ట్ర ఎక్సైజ్, గనులు, భూగర్భశాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతటి కవయిత్రి కాంస్య విగ్రహాన్ని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మొల్ల కాంస్య విగ్రహాన్ని మైసూర్ మహారాజా, ఎంపీ, యదువీర కృష్ణదత్త చామరాజ వడయార్



శనివారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగు జాతికి విలువైన రత్నం మొల్ల అని కొనియాడారు. నన్నయ్య ఆదికవి అయితే ఆదికవయిత్రి మొల్ల అని కీర్తించారు. తెలుగు సాహిత్య చరిత్రలో రచయిత్రి మొల్లకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.

రామాయణాన్ని అచ్చ తెలుగులో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో అనువదించిన మహా కవయిత్రి మొల్ల అని అన్నారు. మొల్లను ఆదర్శంగా తీసుకుని బాలికలు ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. బాలికల చదువు దేశానికే వెలుగని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

తెలుగు భాష గొప్పదని, అటువంటి తెలుగును భావి తరాలకు అందించాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేసుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. మాతృభాషకు మొదటి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే ఇది సాధ్యమవుతుందన్నారు. ప్రపంచదేశాల్లో ఇప్పటికీ మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడ్డాయంటే దానికి కారణం రామాయణం ఒక్కటే అని అన్నారు. చేతివృత్తులు, కులవృత్తులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మహా కవయిత్రి మొల్ల మన తెలుగు రచయిత కావడం మన అదృష్టమన్నారు.

మైసూర్ మహారాజా, ఎంపీ, యదువీర కృష్ణదత్త చామరాజ వడయార్ మాట్లాడుతూ.. ఎన్నో శతాబ్ధాల నుండి కన్నడ, ఆంధ్ర రాష్ట్రాలకు సన్నిహిత సంభందాలు ఉన్నాయని గుర్తుచేశారు. తెలుగు కవయిత్రి మొల్ల ఒక ధీరవనిత అని కొనియాడారు. నాటి కాలంలో రాజాస్థానాల అండ లేకుండ ఒక కావ్యం రాయలేరని, కాని మొల్ల ఏ రాజాస్థానం అండ లేకుండ అచ్చతెలుగులో రామాయణం రచించి ఆ శ్రీ రాముడికే అంకితమిచ్చారన్నారు.

శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి రెండు రాష్ట్రాల మధ్య మంచి మైత్రీ కొనసాగుతుందన్నారు. మైసూర్ ఆస్థానంలో ఎందరో తెలుగు వారు వివిధ పదవులు అలంకరించారన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య తెలుగు సంతతి వాడని ఆయన గురించి తెలియని భారతీయుడు ఉండడన్నారు. తెలుగు రాష్ట్రంలో కుమ్మరి శాలివాహన సంఘ అభివృద్ధికి ఐలాపురం వెంకయ్య విశేష కృషి చేస్తున్నాడన్నారు.

కార్యక్రమంలో ఎంఎల్సీలు దువ్వారపు రామారావు, కె.ఎస్. లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, గద్దె రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావ్, కమ్మరి శాలివాహన సంఘ ప్రముఖులు ప్రసంగించారు. అనంతరం నిర్వాకులు మంత్రి కొల్లు రవీంద్ర, అతిధులను ఘనంగా సత్కరించారు



# కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం...

- బైక్ మెకానిక్‌లకు టూల్ కిట్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, మహానాడు:**
మెకానిక్‌లు, నిర్మాణరంగ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉండి వారికి గౌరవప్రదమై జీవితం అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలుగు దేశం పార్టీ(టీడీపీ) వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతికుటుంబం సంతోషంగా ఉండాలని.. అందులో తమవంతు సాయం ఉండడం ఎంతో సంతృప్తినిచ్చే విషయంగా భావిస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం పెద్దసంఖ్యలో బైక్ మెకానిక్‌లకు ఆయన టూల్ కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.

శివశక్తి ఫౌండేషన్ ద్వారా నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు చెందిన 120 మంది బైక్ మెకానిక్‌లకు 120 టూల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథులుగా పాల్గొని టూల్ కిట్లు అందించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే జీవీ మాట్లాడారు. విజయవాడలో వరద ఉద్ధృతికి వేలాది వాహనాలు దెబ్బతిన్నాయని, వాటికి మరమ్మతులు చేయడానికి మెకానిక్‌లు సరిపోవడం లేదని, ఇలాంటి తరుణంలో నవ్యాంధ్ర టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అక్కడకు వెళ్ళి బైక్‌లకు ఉచిత మరమ్మతులు చేస్తామనడం సంతోషంగా ఉందన్నారు. వారు భవిష్యత్తులో ఇదే తరహా సేవా భావంతో ముందుకెళ్లాలని కోరుకుంటున్నానని, తన అండదండలు ఎల్లప్పుడూ యువతకు ఉంటాయన్నారు.

విజయవాడ వరద సహాయక చర్యల్లో పాల్గొని విశేష సేవలందించిన వినుకొండ పురపాలక కమిషనర్, సిబ్బందిని కూడా ఈ వేదిక ద్వారా జీవీ ఆంజనేయులు అభినందించారు. కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చిన 3 నెలల్లోనే సీఎం చంద్రబాబును అడిగి వినుకొండ ఘాట్ రోడ్ నుంచి షాదీఖానా, తితిదే కల్యాణ మండపానికి రూ.3 కోట్లు, రామలింగేశ్వరస్వామి గుడి నిర్మాణానికి రూ.2 కోట్లు సాధించుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలియదు..గుర్తులేదు...

- పోలీసు విచారణలో వైకాపా నేతల సమాధానం
- పాసుపోర్టుల అప్పగింత

**అమరావతి,మహానాడు:**
తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో వైకాపా నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, తలశిల రఘురామ్, న్యాయవాది గవాస్కర్ పోలీసు విచారణకు హాజరయ్యారు. 48గంటల్లో విచారణ అధికారికి పాస్‌పోర్టులు అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శని వారం వైకాపా ఎమ్మెల్సీలు తలశిల రఘురామమ్, లేళ్ల అప్పిరెడ్డి, ఇతర నేతలు దేవినేని అవినాష్, న్యాయవాది గవాస్కర్ మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో పాస్‌పోర్టులు అందజేశారు.

మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ, అదనపు ఎస్పీ కొల్లి శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వీరిని విచారిస్తున్నారు. విశ్వస నీయ సమాచారం మేరకు.. ఆరోజు ఘటనలో తమకేది గుర్తులేదని చెప్పినట్లు తెలిసింది. జగన్ను విమర్శించినందుకే కార్యకర్తలు దాడి చేసినట్లు తమకు తెలుసన్నారు. ఆరోజు తాము ఎక్కడా ప్రత్యక్షంగా పాల్గొన లేదని చెప్పినట్లు తెలిసింది.



విచారణ అధికారులు ఏ విషయాలు అడిగిన తమకు తెలియదని, గుర్తు లేదని సమాధానాలు చెబుతున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా మంగళగిరి పోలీస్ స్టేషన్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పాసుపోర్టుల అప్పగింత**
సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారు పాస్‌పోర్టులను పోలీసులకు స్వాధీనం చేశారు.

# అహం ఎలాంటిదో తెలుసా?

ఒక మహానగరంలో ఒక గొప్ప శిల్పి వుండేవాడు. ఆయన శిల్పాలను ఎంత గొప్పగా చెక్కేవాడంటే , పేరు ప్రఖ్యాతులున్న విమర్శకులు కూడా ఆయన శిల్పాల్లో ఏ చిన్న తప్పునూ పట్టలేకపోయేవారు. ఆయన చెక్కిన శిల్పాలున్న పెద్ద గది లోకి వెళితే, అవన్నీ ప్రాణమున్నవాటివిగా, మన పక్కన వున్నట్టు, మనకు చేయి అందిస్తున్నట్టు, మనతో మాట్లాడుతున్నట్టు ... సజీవంగా వుండేవి.

ఎటువంటి వారైనా మంత్రముగ్ధులు కావాల్సిందే ! ఆ అసాధారణ ప్రతిభ, నైపుణ్యం నెమ్మదిగా అతనిలో అహంభావాన్ని [Ego] నింపాయి. ఇదిలావుండగా , ఒకరోజు ఒక జ్యోతిష్కుడు ఆయన చేతిని, జన్మ నక్షత్ర వివరాలను పరిశీలించి " మీరు ఫలానా రోజు చనిపోతారు సుమా ! " అని చెప్పాడు.

శిల్పికి చెమటలు పట్టాయి. ఆయన ఇలా అనుకొన్నాడు : 'నేను బ్రహ్మ లాంటివాడిని కదా, ఆయన [బ్రహ్మ] మనుషలను సృష్టిస్తే, ఆ రూపాలకు నేను ప్రతిరూపాలా అనిపించే శిల్పాలు చేస్తాను. కాబట్టి, నేను అపర బ్రహ్మ అవుతాను. మృత్యువు వచ్చిన రోజున నాలాగే వున్న మరో ఏడు శిల్పాలను చెక్కివుంచుతాను. అపుడు మృత్యుదేవత ప్రాణమున్న శిల్పి ఎవరో, బొమ్మ ఏదో కనుక్కోలేక వెళ్ళిపోతుంది. నేను మృత్యువుకు దొరకను అని ఉపాయం పన్నాడు .

'అచ్చు తనలాగా వున్న శిల్పాలు ఏడు చెక్కి , మృత్యు దేవత వచ్చే రోజున ఒక దాని వెనుక దాక్కొన్నాడు.

మృత్యుదేవత ఆ గదిలోకి వచ్చింది. శిల్పి శ్వాసను పూర్తిగా నియంత్రించి కదలకుండా నిలుచున్నాడు. దేవత వెతుకుతూ వస్తోంది. ఊపిరిబిగపట్టి చూస్తున్నాడు శిల్పి. ఇక కనుక్కోలేదు అని అనుకొన్నాడు. శిల్పి ప్రతిభకు మృత్యు




దేవత ఆశ్చర్య పోయింది. ఎంత ప్రయత్నం చేసినా జీవి ఎవరో శిల్పమేదో కనుక్కోలేక పోయింది.

ఇక తనవల్ల కాదని వచ్చిన దారినే వెళ్లిపోవాలనుకుని వెనుతిరిగింది. శిల్పి ఆనందానికి అవధులు లేవు. తన తెలివి తేటలను తన కళా నైపుణ్యాన్ని తనలో తానే పొగుడు కుంటున్నాడు. ఇంతలో దేవత మళ్ళీ శిల్పాల వైపు తిరిగి " ఈ శిల్పి ఎవరోకానీ , ఎంత అద్భుతంగా శిల్పాలు చెక్కాడు ! కానీ ఈ ఒక్క శిల్పంలోనే అతను ఒక చిన్న తప్పు చేసాడు ! అంది.

" అంతే ! మన అపరబ్రహ్మకు అహం దెబ్బతింది. తన కెరీర్ లో ఇప్పటివరకు హేమాహేమీలు ఒక్కరుకూడా వంక పెట్టలేదు. అలాంటిది ఈరోజు తప్పు జరిగింది అంటుందా ఈ దేవత అనుకున్నాడు. వెంటనే తాను దాక్కొన్నాడు అన్న సంగతి కూడా మరచి కోపంతో " ఏది ? ఎక్కడుంది తప్పు ? అంతా చక్కగావుంది. ఏ తప్పూ లేదు ! " అనేసాడు.

అపుడు మృత్యుదేవత నవ్వుతూ, " నాకు తెలుసు అందులో ఏ తప్పూ లేదని. కానీ నిన్ను గుర్తించడానికి చెప్పానంతే. నేనేమీ నిన్ను పట్టుకోలేదు, నీకు నువ్వే పట్టుబడ్డావు! ప్రాణాధారమైన నీ శ్వాసను కూడా నియంత్రించగలిగావు కానీ, నీ అహంభావాన్ని మాత్రం నియంత్రించలేకపోయావు, చివరకు అదే నిన్ను పట్టించింది ," అని ఆయన్ను తీసుకెళ్ళిపోయింది.

మనం పెంచుకొనే అహంభావం [Ego] అంత ప్రమాదకరమైనది. అది సత్యాన్ని చూడనివ్వదు, వాస్తవాన్ని తెలుసుకోనివ్వదు, మనం అనుకొన్నదే కరెక్టు, ఇతరులదే తప్పు అని మనం అనుకొనేలాగా చేస్తుంది. నెమ్మదిగా అది స్వార్థానికి దారి తీసి " నేను బాగుంటే చాలు , నా కుటుంబం బాగుంటే చాలు " అనుకొంటాము.

స్వార్థం ప్రకృతి విరుద్ధం, దైవం నుండి మనకు అందాల్సిన అనుగ్రహన్ని అడ్డుకొనే దెయ్యం స్వార్థం.

మీరు గమనించారా ? " అహంభావం " అనే పదం లోంచి ' అహం ' తీసేస్తే మిగిలేది ' భావం '. అంటే ' అర్థం'. అర్థమైతే అనర్థం జరగదు.

**- లయన్ ఆవుల గోపాలరావు**

# అసమర్ధుడి జీవనయాత్రలా రేవంత్ పాలన

- ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపడి.. చావు డప్పులు కొట్టండి అని మాట్లాడిదే రేవంత్
- హైదరాబాద్‌లో ఉన్న ప్రజలు అందరు మా వారే
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,మహానాడు:**
తొమ్మిదిన్నర నెలలుగా అసమర్ధుడి జీవనయాత్ర లాగా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుంది.100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షలు రుణమాఫీ అని చెప్పి,రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను మోసం చేసిండు రేవంత్ రెడ్డి.

ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి కాళ్లు పట్టుకొని మరి కండువాలు కప్పుతాడు.పది మంది ఎమ్మెల్యేలు పోయారు. ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుండి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతారు. హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం మొదలైంది. ఫిరాయింపులపై స్పీకర్ ని కలిసి సుప్రీంకోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ ఫిర్యాదు చేసినం.

దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసిందే కౌశిక్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ తరపున హైకోర్టు జస్టిస్‌కి కృతజ్ఞతలు చెబుతున్న. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపడి చావు డప్పులు కొట్టండి అని మాట్లాడి0దే రేవంత్ రెడ్డి.

హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపుడి గాంధీని పీఏసీ చైర్మన్‌గా నియమిస్తూ ప్రకటన చేశారు. ప్రజాస్వామ్య విలువలు తుంగలో తొక్కుతూ ఎలా చేస్తారు అని ప్రశ్నిస్తే, పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటి మీద దాడికి దిగారు. ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడు లేదు.ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా వచ్చారు. చేతగాని ముఖ్యమంత్రి వల్లనే ఇదంతా జరుగుతుంది. రేపు జరగరానిది జరిగితే ఎవరు భాద్యత వహిస్తారు?ముఖ్యమంత్రి ఎక్కడ ఉన్నాడో తెలియదు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇప్పటికైన చెప్పాలి ఏ పార్టీలో ఉన్నారో.

గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రా మాలు చేస్తున్నారు. నీలాంటి పనికిమాలిన ముఖ్యమంత్రులను చూశాం

పైశాచిక ఆనందం కోసమే ఇదంతా రేవంత్ చేస్తున్నాడు. ఇవన్నీ తిరిగి రేవంత్‌కి తిరిగి చుట్టుకుంటాయి.అధికారం ఎవరికి శాశ్వతం కాదు.

దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలం అయిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిజిపిని డిమాండ్ చేస్తున్నాము. మా ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి అర్ధరాత్రి వరకు తిప్పితే తెలంగాణ ప్రజలు మొత్తం మా వెంట నిలిచారు. ముఖ్య మంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారు. నిన్న మముల్ని హౌజ్ అరెస్ట్ చేసి గాంధీని రక్షణ కల్పించారు. గాంధీని హౌజ్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘ టనలు జరిగేవి కావు కాదు.

హైదరాబాద్‌లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా మెయింటైన్ చేసాము. హైదరాబాద్ లో ఉన్న ప్రజలు అందరు మా వారే. హైదరాబాద్ లో ఉన్న



ప్రజలు అందరు మా వారే. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు. ఇప్పుడు ఉండవు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు.

కాంగ్రెస్‌లో ఎందుకు చేరినవ్ దిక్కుమాలిన పీఏసీ పదవి కోసం.. ఇలాంటి మాటలు మాట్లాడిన గాంధీకి సిగ్గుం డాలి. ఒక్కసారి నియోజకవర్గ ప్రజలను అడిగితే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో చెబుతారు.

7

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 15, సెప్టెంబర్ 2024 ‖

# టీడీపీ సెంట్రల్ ఆఫీసులో రసవత్తరంగా వేలం పాట

◆ రూ.27 వేలకు లంబోదరుడి లడ్డూ కైవసం

మంగళగిరి, మహానాడు: వినాయక చవితి వేడుకల్లో ముఖ్యమైన ఘట్టం తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంవద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో శనివారం చోటుచేసుకుంది. వినాయకుడి చల్లని చూపులు పడి.. ఎంతో మహిమాన్వితమైన లడ్డూను పొందేందుకు.. టీడీపీ నాయకులు, కార్యాలయ సిబ్బంది పోటీ పడ్డారు. వేలం పాటలో పోటాపోటీగా వేలం పాడుతూ.. విఘ్నేశ్వరుడి లడ్డూను కైవసం



చేసుకోవాలని తీవ్రంగా యత్నించారు. రసవత్తరంగా సాగిన వేలంపాటలో కేంద్ర కార్యా లయంలో పనిచేస్తున్న ప్రోగ్రాం కమిటీ రూ.27,000లకు లంబోదరుడి లడ్డూని కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ఏవీ రమణ, ధారపనేని నరేంద్ర, రాంబాబు, హర్షా, ధామోదర్, సంపత్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రేపు ఆదివారం వినాయక నిమజ్జన కార్యక్రమం అట్టహాసంగా జరగనుంది. అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఏక దంతుడి ఆశీసులు పొందాలని, నాయకులు, కార్యాలయ సిబ్బంది కోరారు.

## అతి భయంకర బాడీబిల్డర్ 36 ఏళ్ళ వయసులో మృతి!



బెలారస్: ప్రతీ రోజూ 2.5 కిలోల మాంసం ఆరగించి, ప్రపంచంలోనే అతి భయం కరమైన బాడీ బిల్డర్‌గా పేరు పొందిన ఇల్లియా యెఫిమ్ చిక్ 36 ఏళ్ల వయసులోనే ఈ లోకాన్ని వీడాడు. గుండె పోటుకు గురైన అతను, ఆపై కోమాలోకి వెళ్ళి కొద్ది రోజులకు మృతి చెందినట్టు సమాచారం.

రోజుకు 16,500 కేలరీల ఆహారం తీసుకుంటానని, ఇందులో 2.5 కిలోల మాంసం కూడా ఉంటుందని గతంలో ఇల్లియా వెల్లడించాడు. రోజుకు ఏడు సార్లు తింటాను అని తెలిపారు. ఆరు అడుగులకు పైగా పొడవు ఉండే 155 కేజీలు బరువు ఉండేవాడు.

## ఉప ఖజానా కార్యాలయ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

పెదకూరపాడు, మహానాడు: పట్టణంలో నూతనంగా నిర్మించనున్న ఉప ఖజానా(సబ్ ట్రెజరీ) కార్యాలయ పనులకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. కోటి ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం



వద్ద ఉప ఖజానా కార్యాలయ నూతన భవనాన్ని నిర్మించనున్నారు. ఈ భవనానికి ఎమ్మెల్యే... అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగులు ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. వచ్చే మార్చి నాటికి భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## డ్రైన్ల మీద ఆక్రమణల తొలగింపు

గుంటూరు, మహానాడు: నగరంలో వర్షం నీరు డ్రైన్లలోకి మాత్రమే వెళ్ళాలని, డ్రైన్ల మీద ఆక్రమణల తొలగింపు ప్రారంభించామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి



శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం కొత్తపేట ఓల్డ్ క్లబ్ రోడ్, రైలు పేట, పొత్తూరి వారి తోట, గుంటూరువారి తోట తదితర ప్రాంతాల్లో పర్యటించి, డ్రైన్ల ఆక్రమణలు గమనించి, తొలగింపు పనులపై క్షేత్ర స్థాయి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

## సీఎం సహాయనిధికి న్యాయవాది సత్యం విరాళం

వినుకొండ, మహానాడు: విజయవాడ వరద బాధితుల సహాయార్థం తమ వంతు సహాయం అందజేయాలని సీఎం చంద్రబాబు పిలుపు మేరకు... పట్టణానికి చెందిన



న్యాయవాది, ఆరుషి ఇన్ ఫ్రా అండ్ డెవలపర్స్ అధినేత యెండ్లూరి సత్యనారాయణ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి రూ.లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది సత్యనారాయణను నారా లోకేష్ అభినందించారు.

## పోర్ట్‌బ్లెయిర్ పేరు ఇకపై "శ్రీ విజయపురం"

అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును "శ్రీ విజయపురం"గా కేంద్రప్రభుత్వం మార్చింది. అండమాన్ రాజధానిగా "శ్రీ విజయపురం"ని మారుస్తున్నట్టు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించారు.








# గణపతి ముందు ఏమిటీ కుప్పిగంతులు?

◆ డిజెల సంప్రదాయం ఎక్కడిది?
◆ సినిమా పాటల గంతులేమిటి?
◆ ముస్లిం, క్రైస్తవులను చూసి నేర్చుకోండి
◆ ఇదేనా మన సంస్కృతీ సంప్రదాయం?
◆ పెరుగుతున్న గణపతులు?.. తరుగుతున్న ఐక్యతకు సంకేతమే

ప్రతి సంవత్సరం వినాయకచవితి ముందు నేను పొందే ఆవేదన మీ ముందు పెడుతున్నాను. ఓపిగ్గా చదవండి... బాధ్యతగా ఆలోచించండి.

ఈద్ రోజున మసీదు ముందు ముస్లింలు, మద్యం మత్తులో అసభ్యకరమైన పాటలు వేసి, నృత్యం చేయడం మీరు ఎప్పుడైనా చూశారా?

ఏసుక్రీస్తు ముందు సినిమా హీరోల ఐటం సాంగ్స్ కు, క్రైస్తవులు నృత్యం చేయడం మీరెప్పుడైనా చూశారా?

మరి జైన మతస్థులు, సిక్కులు, బౌద్ధులు తమ దేవుడి ముందు బూతు పాటలు పాడుతూ నృత్యం చేయడం మీరు ఎప్పుడైనా చూశారా? చూడలేదు కదూ ?!



ఈ మతాలన్నీ ఎంతో చిత్తశుద్ధితో తమ మతాన్ని తమ ధర్మాన్ని గౌరవిస్తాయి. ఎందుకంటే వారు తమ సంస్కృతి కోసం, తమ మతాన్ని కాపాడుకోవాలి కాబట్టి. కాపాడుకుంటున్నారు కూడా.

మరి అలాంటప్పుడు, మన హిందూ మతానికి చెందిన దేవుళ్ళ ముందు, చిత్తుగా మద్యం తాగి, ఆ మత్తులో అసభ్యకరమైన పాటలకు డీజే పెట్టి మరీ ఈ అసభ్య అర్థ నగ్న నృత్యాలు ఎందుకు? ఈ కళంకం మన హిందూ సమాజంపై ఎవరు, ఎందుకు విధించారు? లేక మనమే అలా చేస్తున్నామా?

డీజేలపై అసభ్యకరమైన పాటలు పెట్టి... కాపాడుకోవాల్సిన మన సనాతన సంస్కృతిని మనమే అవమానిస్తున్నాం, అగౌరవ పరుస్తున్నాము.

ఎందుకు?

మన పండుగలు చాలా ఉత్సాహంగా, పెద్ద ఎత్తున జరుపుకోవాలి. కాదనడం లేదు. సంప్రదాయ సంగీత వాయిద్యాలు, సాంప్రదాయ దుస్తులు, మన వైభవాన్ని చాటి చెప్పే తలపాగా వంటి వాటిని ధరించి, ప్రతి హిందువుల పండుగలో మనం కనిపించాలి. అప్పుడే మన సనాతన సంస్కృతి నిలబడుతుంది.

ఇతర మతస్తులు మనలా, తమ మతపరమైన కార్యక్రమంలో ఎలాంటి వికృత చేష్టలు చేయరు. ఏ ఏడాదిలో హిట్ సినిమా ఉంటే, ఆ ఏడాది ఆ హీరో నమూనా తాలూకు వినాయక విగ్రహం పెడుతున్నారు.

పోయిన ఏడాది క్రితంవరకు, బాహుబలి, గబ్బర్ సింగ్, పుష్ప వినాయకులను చూసాము. ఈ ఏడాది అంతకుమించి వికృత రూపాల వినాయకులు మండపాలలో దర్శనమిస్తే?

ఎటు పోతుంది సమాజం?

ఎటుపోతుంది మన సనాతన ధర్మం?

ఈ విష సంస్కృతి ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో మండపాలలో సాంప్రదాయ పురాణ గణపతి కనబడుతారా?


ఓ సినిమా హీరోల్లారా ?.. దర్శక నిర్మతలారా ? .. మీకు బాధ్యత లేదా ? మీ అభిమానులను ఇలాంటి వికృత చేష్టలను చేయకుండా ఆపడానికి?

సినిమా ఈవెంట్లలో అభిమానులను ఉద్దేశించి ఇది



తప్పని చెప్పడానికి మీకు నోరు రావడం లేదా?

ఓ ప్రవచన కర్త లారా ?
ఓ పీఠాధిపతులారా ?
ఓ సాధు పుంగవులారా ?
ఓ రాజకీయ నాయకులారా ?
ఓ మీడియా ప్రతినిధులారా ?
ఈ పండుగ సమయాల్లో మీరంతా ఏమైపోతారు ?
ఎందుకు మీ కంటికి ఇవి దారుణాలుగా కనిపించవు ?



మనకు మన ఋషులు ధారపోసిన జ్ఞానం ఇదేనా? ఒక్కసారి ఆలోచించండి.

మండపాల దగ్గర సినిమా పాటలు పెట్టకండి. వీలైతే భజనలు చేయండి. లేదా ఏమీ చేయకుండా ఉండండి. బలవంతంగా చందాలు వసూలు చేసి మరీ మండపం ఏర్పాటు చేస్తున్నారు. ఎందుకు ఇలా అడగడం? మీకు శక్తి లేకపోతే పెట్టకండి. పక్క వాళ్ళని చూసి మీకు పోటీలు వద్దు. అవన్నీ మూర?పు పనులు. దయచేసి మానండి.

మోరీల పైన మండపాలు, రోడ్డు మీద మండపాలు, ఒక్క కాలనిలో 100 మండపాలు. విపరీత పోటీ రాజకీయం... అన్నీ వికృత చేష్టలే .

చాలా జాగ్రత్తగా గమనించండి....ఒక మండపం నుండి ఒక్కో మండపం పెరిగితే మనలో ఐక్యమత్యం తగ్గుతున్నట్లు. 100 మండపాల నుండి ఒక్కొక్క మండపం తగ్గుతూ ఒక కాలనిలో ఒకే మండపం అయితే ఐక్యమత్యం పెరిగినట్లు.

కనీసం ఇప్పటి నుంచైనా, గణేశోత్సవం, నవరాత్రులు మొదలైన పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకుందాం. మన సంస్కృతిని కాపాడుకుందాం. ఇతరులకు మార్గదర్శకంగా ఉందాం. డీజే లకు బదులుగా హిందూ భక్తి పాటలు, సంగీతం ఆధారంగా శ్లోకాలు పెట్టి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుదాం.

దీన్ని సరిదిద్దడం ఒక్కరితోనే మొదలవ్వాలి. ఆ ఒక్కరు మీరే ఎందుకు కాకూడదు. ధర్మాన్ని కాపాడి దేశ భవిష్యత్తుకు పునాది వేయండి. సంస్కతిని కాపాడే బాధ్యత మననుండే మొదలవ్వాలి.

- మద్దికుంట శ్రీకాంత్ శర్మ

భాగ్యనగరం

హిందూ ధర్మచక్రం సేవా సమితి.



## వైద్య సేవలందినప్పుడే అభివృద్ధి

◆ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

హైదరాబాద్,మహానాడు: దేశంలో పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినప్పుడే అభివృద్ధిలో ముందుకు వెళ్ళగలదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.

హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో నిర్వహించిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పాథలాజిస్ట్ మరియు మైక్రోబయాలజిస్ట్ తెలంగాణ చాప్టర్ 7వ వార్షిక సమావేశానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ఉస్మానియా మెడికల్ కాలేజ్ స్టూడెంట్‌గా చదువుకొని ఇప్పుడు ఎంపీగా ఈ సమావేశానికి రావడం, మీ అందరిని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే పార్లమెంట్ లో మొట్ట మొదటి పాథలాజిస్ట్ డాక్టర్ ఎంపీగా ఉండడం గర్వంగా ఉందని తెలిపారు. పాథలాజీ అనేది భిన్నమైన సబ్జెక్ట్ అని, ఒక పాథలాజిస్ట్ డాక్టర్‌గా గర్వపడుతున్నాని అన్నారు.

నేను ప్రభుత్వ అస్పత్రిలో 6ఏళ్ళు డాక్టర్‌గా పని చేశానని, ఇప్పటికి చాలా ప్రభుత్వ అస్పత్రులలో చిన్న చిన్న పరీక్షలు చేయడానికి కూడా సరైన సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏ వ్యాధి నిర్ధారణ



చేయాలన్న పాథలాజిస్ట్ పైనే డాక్టర్లు ఆధారపడుతున్నారని అన్నారు. కాబట్టి అన్ని పీహెచ్ సీ, సీహెచ్ సీలు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లలో వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఆ దిశగా నా వంతు కృషి చేస్తానని అన్నారు.

కడియం ఫౌండేషన్ ద్వారా మహిళలకు, గర్భిణీ కు న్యూట్రిషన్ కిట్స్, విద్యార్థినిలకు హైజినిక్ కిట్స్ తో పాటు విద్య పరంగా, వైద్యం పరంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. రానున్న రోజులలో పాథలాజిస్ట్ లకు మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు.

డయాగ్నోస్టిక్ సెంటర్ల ఏర్పాటుకు పాథలాజిస్ట్ లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డయాగ్నోస్టిక్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం తరపున అవసరమైన రాయితీలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ అస్పత్రులలో డయాగ్నోస్టిక్ కేంద్రాల ఏర్పాటు చేయడానికి అవసరమైన నిధుల మంజూరు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.



## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీశైలం మల్లన్నకు చోటు

◆ శ్రీశైలం మల్లన్న ఆలయానికి అరుదైన పురస్కారం
◆ ఆలయ విస్తీర్ణం, నంది విగ్రహానికి రికార్డ్స్ లో చోటు
◆ ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న ఆలయ ఈవో పెద్దిరాజు

శ్రీశైలం, మహానాడు: జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. శ్రీశైలం ఆలయ విస్తీర్ణం, అలాగే ఆలయంలోని నంది విగ్రహానికి ఉన్న చరిత్ర, పురాతన పరంగా, ఆధ్యాత్మికంగా, పౌరాణిక ప్రాముఖ్యత కలిగి ఉండడంతో ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఈ ఆలయానికి చోటు లభించింది. ఈ ఆలయానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ధ్రువీవీకరణ పత్రం అందింది. ఈ పత్రాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, ఆలయ ఇవో పెద్దిరాజుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాయింట్ సెక్రటరీ అల్లాజీ ఎలియజర్ అందజేశారు. గతంలోనూ ఈ దేవస్థానం ఏడు విభాగాలకు ఐఎస్ఓ ద్వారా ధ్రువీకరణ పత్రం అందుకుంది.

కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక అమ్మవారి ఆలయం నిత్యం భక్తుల రద్దీతో కిటకిట లాడుతుంటుంది. శివరాత్రి, ఉగాది ఉత్సవాల సమయంలో రికార్డు స్థాయిలో భక్తులు తరలి వస్తుంటారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || ఆదివారం 15, సెప్టెంబర్ 2024 ||



## బాలిక కిడ్నాప్ కేసులో నిందితుని అరెస్ట్



**మంగళగిరి, మహానాడు:** పెదకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన గాడిదపాటి రాజు అనే వ్యక్తి అపార్ట్మెంట్‌లకు వాచ్మెన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆత్మకూరు గ్రామంలో ఒక అపార్ట్మెంట్‌కు వాచ్మెన్‌గా పనిచేస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన తాటి రూపేంద్ర ప్రభు అనే వ్యక్తి రాజు కుమార్తెను వెంబడించి ప్రేమించమని వేధించాడు. ఒక రోజు ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ప్రభు తన మోటార్ సైకిల్ పై వెళ్లి బాలికను బలవంతంగా తన బండిపై ఎక్కించుకుని కిడ్నాప్ చేశాడు.

బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారించిన అనంతరం పోలీసులు నిందితుడు ప్రభును అరెస్టు చేసినట్టు ఎస్సై సిహెచ్ వెంకట్ తెలిపారు.

నిందితునిపై గతంలో గంజాయి, లిక్కర్ కేసులు ఉన్నట్టు ఆయన చెప్పారు. ప్రభును కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని తెలిపారు.



## రాజ్యాధికారమే లక్ష్యంగా సాగుదాం

### ఎంపీ వద్దిరాజు

**హైదరాబాద్,మహానాడు:** రాజ్యాధికారమే లక్ష్యంగా, ధ్యేయంగా ముందుకు సాగుదామని మున్నూరుకాపులు, బీసీలకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. బీసీలు అన్ని రంగాలలో బాగా వెనుకబడి పోయారని,గత ప్రభుత్వంతో పోల్చితే ఈసారి అసెంబ్లీలో ప్రాతినిధ్యం తగ్గిందని ఆవేదన వ్యక్తంచేశారు.

"ట్రస్ట్ ఆఫ్ పటేల్స్ (టాప్)"ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్ శివార్లలోని నాగారం ల్యాండ్ మార్క్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో, తర్వాత తెలంగాణలో మున్నూరుకాపు మంత్రి లేని సందర్భాన్ని మనమిప్పుడు చూస్తున్నామన్నారు.త్వరలో జరుగుతుందని భావిస్తున్న మంత్రివర్గ విస్తరణలో మున్నూరుకాపుకు ఇతర బీసీలకు స్థానం లభించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ సమావేశానికి మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కోర్ కమిటీ సభ్యులు రౌతు కనకయ్య అధ్యక్షత వహించగా వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్, మున్నూరు కాపు ప్రముఖులు డాక్టర్ జే.ఎన్.వెంకట్, మరికల్ పోత సుధీర్ కుమార్, సత్తు మల్లేష్, ఎర్రా నాగేందర్, మీసాల చంద్రయ్య,ఊసా రఘు, లవంగాల అనిల్,పడాల భిక్షపతి,తెల్లా శ్రీధర్,తాడెం రమేష్, తోట వెంకటప్రసాద్, తెల్లా మురళీధర్,నేతి మంగమ్మ, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, గాలి శ్రీనివాస్ తదితరులకు జ్ఞాపికలు ప్రదానం చేసి గౌరవించారు.

## లక్ష్మారెడ్డికి కేటీఆర్ పరామర్శ

**ఆవంచ,మహానాడు:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డిని కేటీఆర్ పరామర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లా, తిమ్మాజీపేట మండలం, ఆవంచ గ్రామంలోని లక్ష్మారెడ్డి ఇంటికి వెళ్లి లక్ష్మారెడ్డి సతీమణి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ



సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. లక్ష్మారెడ్డి పిల్లలతో మాట్లాడుతూ.. తల్లి లేని లోటు తీర్చలేనిదన్నారు.

ఈ కష్ట సమయంలో మనో స్థైర్యాన్ని కోల్పోవద్దని లక్ష్మారెడ్డికి సూచించారు. కేటీఆర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డిని పరామర్శించారు.

## దర్శిలో మెగా జాబ్ మేళా

- టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి వెల్లడి



**దర్శి, మహానాడు:** పట్టణంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్టు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ఈ నెల 18న జరగబోయే ఈ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలి, మొత్తం 32 కంపెనీలు పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ మేళా ద్వారా వెయ్యి మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేపట్టామన్నారు. దర్శిలోని పీటీఎస్ కన్వెన్షన్ హాల్ లో జాబ్ మేళా జరగనున్నట్టు పేర్కొన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, బీటెక్ తదితర కోర్సులు పూర్తయిన నిరుద్యోగ యువకులు తమ పూర్తి వివరాలు, సర్టిఫికెట్‌ల జిరాక్స్‌లు, ఆధార్ కార్డు, పాస్ ఫోటోలతో హాజరుకావాలని సూచించారు. దర్శి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

## కవితను సురక్షితంగా తీసుకొచ్చిన బాబు సర్కారు

- కువైట్‌లో కష్టాలు పడ్డ నారాయణరెడ్డి పల్లి మహిళ



**అమరావతి, మహానాడు:** ఉపాధి కోసం కువైట్ వెళ్ళి పనిప్రదేశంలో కష్టాలు పడుతున్న అన్నమయ్య జిల్లా తంబేపల్లి మండలం నారాయణ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన తిరుపతి కవిత అనే మహిళను తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకుంది. ఆ మహిళను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనల మేరకు ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందిం చారు. ఏపీ ఎన్నార్టీ 24 గంటల హెల్ప్ లైన్ ద్వారా కువైట్ లో ఉన్న సామాజిక కార్యకర్త జిలకర మురళి షేక్ రసీదా బేగం సహాయ సహకారాలతో స్వగ్రామానికి తీసుకురానున్నారు.

ఉపాధి కోసం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఆర్థికంగా నిలదొక్కుకునే ప్రయత్నంలో భాగంగా కువైట్ వెళ్ళిన కవితకు పని ప్రదేశంలో అనేక ఇబ్బందులకు గురయినట్టు వీడియో ద్వారా వివరించింది. ఆమె దగ్గరలో ఉన్న తన సోదరి వద్ద తాత్కాలిక ఆశ్రయం పొంది మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని వీడియో ద్వారా సంప్రదించడంతో, ఆయన తక్షణమే స్పందించి, చర్యలు తీసుకున్నారు. శుక్రవారం ఉదయం మంత్రి కార్యాలయానికి సమాచారం అందిన వెంటనే ఏర్పాటు మొదలు పెట్టారు. దీంతో ఎన్డీయే ప్రభుత్వాన్ని పలువురు అభినందించారు.

## మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గే

# 'తెలంగాణ' వేడుకలకు సీఎం దూరం

- ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్



**హైదరాబాద్, మహానాడు:** మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ విమోచన వేడుకలకు హాజరుకావడం లేదని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే తెలంగాణ విమోచన వేడుకలకు ముఖ్యమంత్రి రాకపోవడం విచారకరమన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడారు. గతంలో కేసీఆర్ కూడా ఇదే విధంగా వ్యవహరించారని మండి పడ్డారు. రేవంత్‌కు కూడా కేసీఆర్‌కు పట్టిన గతే పడుతుందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపలేదు.. అయినప్పటికీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా మూడేళ్ళుగా నరేంద్ర మోదీ ప్రభుత్వం వేడుకలను ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు.

ఈ వేడుకలకు గతంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొని, తెలంగాణ విమోచన దినం చరిత్రను వెలుగులోకి తీసుకొచ్చి, అమరవీరుల పోరాటగాథలను కళ్ళకుకట్టే విధంగా అట్టహాసంగా సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించామని గుర్తుచేశారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా సెప్టెంబరు 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు.

ఈ నేపథ్యంలో భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో రిహార్సల్స్?తో పాటు కవాతు, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను లక్ష్మణ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌తో పాటు మాజీ శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి, ప్రేమ్?సింగ్ రాథోడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ విమోచన వేడులకు సీఎం రేవంత్ రెడ్డి రాకపోవడంపై మండిపడ్డారు. బీఆర్ఎస్ మాదిరిగానే దారుస్సలాం ఆదేశాలకు అనుగుణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఫైరయ్యారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవహరించాల్సింది పోయి.. కేవలం మజ్లిస్ కు లొంగిపోయి, వారి ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించడాన్ని ప్రజలు క్షమించరని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రజాపాలన దినోత్సవం అంటే ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని లక్ష్మణ్ దుయ్యబట్టారు. నిరంకుశ నిజాంకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల చరిత్రను, అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేసేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా జరుపుకోవడం ఇది మూడోసారి అన్నారు. హైదరాబాద్ సంస్థానం నిజాం నుంచి విముక్తి పొందినప్పటికీ కమ్యూనిస్టులు ఎందుకు పోరాటం చేశారో చెప్పాలన్నారు. కేవలం రష్యాతో అనుబంధంగా ఎర్రరాజ్యంగా మార్చడం కోసమే రజాకార్లకు వ్యతిరేకంగా మిలటరీతో యుద్ధానికి దిగారంటూ లక్ష్మణ్ మండిపడ్డారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరుచుకుని, తెలంగాణ విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. విమోచన దినోత్సవం కార్యక్రమానికి సీఎంను ఆహ్వానించామన్నారు. మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి అయన రావడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా మజ్లిస్ మెప్పుకోసం పని చేస్తే తెలంగాణ ప్రజలు సహించరని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 3 నెలల్లో 400 కొత్త బస్సులు కొన్న ఘనత కూటమి సర్కారుది

- భవిష్యత్తులో వినుకొండలో అతిపెద్ద మోడ్రన్ బస్టాండ్
- రెండు కొత్త బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆర్టీసీకి 400 కొత్త బస్సులు కొన్ని ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కొత్తబస్సులతో పాటు బస్టాండ్‌ల ఆధునీకరణపై కూడా దృష్టి పెట్టి ప్రజారవాణకు కొత్తరూపు కల్పిస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే ముఖ్యంగా రాయలసీమకు ముఖద్వారంగా ఉన్న వినుకొండ ఆర్టీసీ డిపోను అన్ని హంగులతో ఆధునికంగా తీర్చిదిద్దబోతున్నామన్నారు. వినుకొండ ఆర్టీసీ డిపో పరిధిలో వినుకొండ-హైదరాబాద్ సూపర్ లగ్జరీ, వినుకొండ-విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్సులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీలో నూతన శకం ప్రారంభమైందని అందుకు తగినట్టే ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన 3



నెలల్లోనే వందలాది ఆధునాతన సౌకర్యాలున్న బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెట్టడం మార్పుకి నిదర్శనమన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో నిత్యం ప్రయాణించే 40 లక్షలమందికి డొక్కు బస్సులు తిప్పి ప్రయాణికుల ముప్పు తిప్పలు పెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

జగన్ హయాంలో రద్దు చేసిన పల్లెవెలుగు సర్వీసుల పునరుద్ధరణతో పాటు కొత్తసర్వీసులతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. సీతారాంపురం తండాకు బస్సు సర్వీసును ఏర్పాటు చేశామన్నారు. పేదలకు ఎక్కడ బస్సు సర్వీసు అవసరమైతే అక్కడ ఆర్టీసీ సేవలను మెరుగ్గా అందిస్తామన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తూ సంస్థను లాభాలబాట పట్టించాలని కోరారు. ప్రయాణికులకు బ్రహ్మాండమైన సౌకర్యాలు ఉండే విధంగా మోడరన్ బస్టాండ్ నిర్మాణాన్ని చేపడతామని ప్రకటించారు. ఇప్పటికే ఆ విషయమై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డితో మాట్లాడానని, ఆయన కూడా సూచనప్రాయంగా ఒప్పుకున్నారని, కచ్చితంగా బస్టాండ్ నిర్మాణం చేపడదామన్నారు.

అనంతరం డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక వినుకొండ డిపోకు 16 కొత్త బస్సులు వచ్చాయన్నారు. 7 సూపర్ లగ్జరీలు, 6 ఎక్స్‌ప్రెస్‌లు, 3 పల్లె వెలుగు బస్సులు అందించారన్నా రు. ఇంద్ర బస్సులు కూడా వచ్చాయని, రిజిస్ట్రేషన్ పూర్తికాక గ్యారేజీలో ఉన్నాయని, త్వరలో వాటిని ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇంకా కొన్ని కొత్త బస్సులు రావాల్సి ఉందని, 15 ప్రైవేట్ బస్సులు రావాలని, ఈ నెలాఖరు నాటికి అవీ సేవల్లోకి వస్తాయన్నారు. కొత్తబస్సుల రాకతో ఇకపై విజయవాడకు 15 నిమిషాల కాల వ్యవధితో దాదాపు 31 బస్సులు తిప్పడానికి అవకాశం ఉందన్నారు.

స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సహకారంతో డిపోను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రోత్సాహకంతో నూతన బస్టాండ్ నిర్మాణం కూడా జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ అయిబ్ ఖాన్, పత్తి పూర్ణచంద్రరావు, పెమ్మసాని నాగేశ్వరరావు, సౌదాగర్ జానీ భాష, చికెన్ బాబు, గోల్డ్ కరిముల్ల, బోడెపుడి రామారావు, పలు ఆర్టీసీ యూనియన్ లు నాయకులు పాల్గొన్నారు.

## ఏలేరు వరద ముమ్మాటికీ

# జగన్ మేడ్ మిస్టేకే...

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**నెల్లూరు, మహానాడు:** ఏలేరు వరద నష్టం.. మాన్ మేడ్ మిస్టేక్.. ఎస్..జగన్ మేడ్ మిస్టేక్ అని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఆయన నెల్లూరులో మీడియాతో ఏమన్నారంటే..

అది ముమ్మాటికీ జగన్ మేడ్ మిస్టేక్. రివర్స్ టెండరింగ్ పేరుతోఏలేరు ఆధునికీకరణను అటకెక్కించిన వైసీపీ ప్రభుత్వం. ఇప్పుడు ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత, నిరంతర పర్య వేక్షణతోనే భారీ నష్టం తప్పింది. నిరంతరం వరద బాధితుల మధ్యే ఉన్న సీఎం చంద్రబాబు నాయుడిని ప్యాలెస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించడం హాస్యాస్పదం.

జగన్మోహన్ రెడ్డి ప్రవర్తన చూస్తుంటే...పిచ్చి ముదిరి పాకాన పడినట్టోంది. మొన్న కురిసిన భారీ వర్షాలకు ఏలేరు రిజర్వాయర్ కు భారీగా వరద పోటెత్తి పొలాలు ముంపునకు గురయ్యాయి. చింతపల్లి, వై.రామవరం, కేడీపేట ప్రాంతాల్లో ఒక్కరోజు కురిసిన 15 సెం.మీ వర్షంతో ఊహించని స్థాయిలో వరద వచ్చింది. 47 వేల క్యూసెక్కుల వరద ప్రవాహంతో పంటలు మునిగి రైతులు నష్టపోయారు. మంత్రులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా ప్రజలకు ముప్పు లేకుండా కాపాడారు. 2003లో 42 వేల క్యూసెక్కుల ప్రవాహానికి ఏలేరు రిజర్వాయర్ కింద పొలాలు మొత్తం మునిగిపోయాయి. 2020లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 17 వేల క్యూసెక్కుల ప్రవాహానికే కాకినాడ వరకు మునిగిపోయింది.

ఇప్పుడు 47 వేల క్యూసెక్కుల ప్రవాహం వచ్చినా నష్టపరిధిని తగ్గించడంలో ప్రభుత్వం చాలా వరకు సఫలమైంది. వరద బాధితులను పరామర్శించేందుకు జగన్మోహన్ రెడ్డి టపాసులు కాల్చుకుంటూ, ముద్దులు పెట్టుకుంటూ, చేతులూపుకుంటూ వెళ్లడం హాస్యాస్పదం. ఏలేరు వరద మాన్ మేడ్ మిస్టేక్ అని జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. ఎస్...అది



ముమ్మాటికీ మాన్ మేడ్ మిస్టేకే...ఆ మాన్ జగన్మోహన్ రెడ్డే..అది జగన్ మేడ్ మిస్టేకే. ఏలేరు వరదకు కారణమైన కాలువలో ప్రవాహ స్థాయిని 10 వేల క్యూసెక్కుల నుంచి 70 వేల క్యూసెక్కులకు పెంచేందుకు 2019లో టీడీపీప్రభుత్వం రూ.292 కోట్లు పనులకు టెండర్ పిలిచింది. టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు మొదలు పెట్టే సమయంలో వైసీపీ అధికారంలోకి వచ్చింది. వైసీపీ హయాంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కాలువ ఆధునీకరణ పనులను మూలనపెట్టేశారు. ఐదేళ్ల పాలనలో ఆ కాలువ పనుల జోలికే పోలేదు.. ఇదే జగన్మోహన్ రెడ్డి చేసిన మిస్టేక్!

తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని రాజకీయం చేసే జగన్మోహన్ రెడ్డికి క్యూసెక్, టీఎంసీ, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లోకు తేడా తెలియదు.

వరద బాధితులను పరామర్శించడం కూడా చేతకాని వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. దోచుకునే అవకాశం లేకుండా పోయిందని కుట్రపూరిత రాజకీయాలు మొదలుపెట్టాడు. ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి, కూటమికి 164 సీట్లు ఇస్తే ఆయనకు రాష్ట్రపతి పాలన కావాలంట. అర్జెంటుగా ఆయన సీఎం సీటులో కూర్చోవాలని కలలు కంటూ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో కీలక శాఖలైన ఇరిగేషన్, వ్యవసాయాన్ని మూతేశారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర విభజన కారణంగా ఆర్థిక కష్టాలున్నప్పటికీ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.63 వేల కోట్లు ఖర్చుపెట్టాం

2019-24 మధ్య అదే స్థాయిలో పనులు జరగాలంటే పెరిగిన ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం రూ.80 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. కానీ వైసీపీ ప్రభుత్వం ఖర్చు పెట్టింది కేవలం రూ.20 వేల కోట్లే. ఆ నిధుల విషయంలో కూడా కోస్తా ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు.

పెద్దిరెడ్డి, చిన్నిరెడ్డితో పాటు ఆ రెడ్డి.. ఈరెడ్డిల ప్రయోజనాల కోసం వాళ్లు కోరిన జిల్లాల్లో, వారికే ఇచ్చి ఆ నిధులను కూడా రైతులకు ఉపయోగపడకుండా చేశారు. ఆ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖ మంత్రి రికార్డింగ్ డాన్సులు, స్టెప్పులకు పరిమితమయ్యారు. సీఎం పబ్జీ ఆటతో గడిపేశారు. ఇక ఇరిగేషన్ శాఖను పట్టించుకునేదెవరు? ఇన్ని దుర్మార్గాలు చేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. ప్రజాధనం దోచుకుని రూ.3.5 లక్షల కోట్ల ఆస్తులు పోగేసుకున్న జగన్మోహన్ రెడ్డి కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి రూ.కోటి మాత్రమే ఇస్తాననడం మరీ విడ్డూరం!

జనం గుండె చప్పుడు
# మహానాడు
9
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 15, సెప్టెంబర్ 2024 ‖

పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ రాపర్తి వద్ద గల గొర్రిఖండి కాలువను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏలేరు ఆధునీకరణలో భాగంగా గతంలో జములపల్లి నుండి రాపర్తి వరకూ ఈ కాలువ తవ్వడం జరిగింది. ఈ కాలువ కింద గల వేలాది ఎకరాలు వరదలకు మునిగిపోయి వరి చేలు కుళ్ళిపోవడం జరిగిందని తెలిపారు.





## అన్నదాత ఆనందంగా ఉండాలి

◆ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు:
గణనాథుని ఆశీస్సులతో రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని, కూటమి ప్రజా ప్రభుత్వంలో ప్రకృతి అనుకూలించి పుష్కలంగా వర్షాలు పడ్డాయని డ్యాంలు నిండాయని అన్నదాతకు మేలు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆశాభావం వ్యక్తం చేశారు. తూర్పు చౌటపాలెం గ్రామంలో వినాయకుని ఉత్సవాలల్లో ఆమె, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని, గణపతికి పూజలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడారు. వందరోజుల కూటమి పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ సారథ్యంలో ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. పది రోజుల్లో బెజవాడ బాధితులను ఆదుకోవడం గొప్పగా చెప్పుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి స్ఫూర్తితో మనమంతా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువతను వినాయక చవితి మహోత్సవాలు ఆధ్యాత్మిక వైపు నడిపిస్తూ చెడుకు దూరంగా ఉండేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు. అయితే నిమజ్జనం సమయంలో యువత జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తలతో ఉండాలని, పెద్దవారు నియంత్రించాలని ఆమె కోరారు.







భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2024, సెప్టెంబర్ 17 th సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో రిహార్సల్‌తో పాటు కవాతు మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాట్లను పరిశీలించిన బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, డాకె. లక్ష్మణ్



జగ్గయ్యపేట ఆర్టిసి డిపో పరిసరాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శనివారం ఉదయం సందర్శించారు. డిపోలో పరిసరాలను పరిశీలించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.మరుగుదొడ్లు,ప్లాట్ ఫామ్, ఆర్టీసీ కార్యాలయానికి మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5కోట్లు విరాళంగా అందించిన దివిస్ ల్యాబొరేటరీస్. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్‌ను అందజేసిన దివిస్ ల్యాబోరేటరీ సీఈవో డాక్టర్ కిరణ్.



## 32 డివిజన్‌లలో నీటి పంపింగ్, శానిటేషన్ పూర్తి

◆ ఇళ్ళ క్లీనింగ్‌కు 25 నీటి ట్యాంకర్లు : మంత్రి నారాయణ

విజయవాడ, మహానాడు:
నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో 14వ రోజు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పర్యటించి, సహాయక చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన శనివారం రాత్రి మీడియాతో ఏమన్నారంటే... నగరంలోని 32 డివిజన్ లలో వరద నీటి పంపింగ్, శానిటేషన్ పూర్తి. కండ్రిక సాయిబాబా నగర్ లో అక్కడి బాధితులు ఇళ్ళ క్లీనింగ్ కోసం ట్యాంకర్ల ను ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే 25 నీటి ట్యాంకర్లు వెంటనే తీసుకురావాలని ఆదేశించా... బుడమేరు వరద నుంచి నేటితో ప్రజలకు విముక్తి. కాసేపట్లో ఇళ్ళ క్లీనింగ్ కూడా పూర్తికానుంది. హ్యాట్సాఫ్ సీఎం చంద్రబాబు అని ప్రజలంతా అంటున్నారు. మొదట్లో కొంచెం ఇబ్బంది పడినా... సీఎం, మంత్రులు, అధికారులు, పడిన కష్టం మాకు తెలుసని ప్రజలంతా అంటున్నారు.

వరద సహాయక చర్యలకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రజాప్రతినిధులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. చాలా మంది స్వచ్ఛందంగా వచ్చి ఆహారం అందించడంతో పాటు ఇతర సహాయక చర్యల్లో పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో పాటు మొత్తం 10 వేల మంది వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఇతర జిల్లాల్లోని మున్సిపల్ కమిషనర్‌లతో పాటు ఇతర



శాఖల సిబ్బంది కూడా నిర్విరామంగా కష్టపడ్డారు.

14 రోజుల పాటు ఇబ్బంది పడిన కొంతమంది తమ ఆవేదన వ్యక్తం చేయడంలో తప్పు లేదు. ఆపరేషన్ బుడమేరు కు సంబంధించి పలు శాఖల తో చర్చించి ఎలా ముందుకెళ్ళాలని నిర్ణయం తీసుకుంటాం. వరద సహాయక చర్యల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలుపుతున్నాను. ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకెళ్లిన మీడియాకు ధన్యవాదాలు.

## శరవేగంగా డ్రైన్‌ల్లోని సిల్ట్ తొలగింపు

◆ మంత్రి నారాయణ

విజయవాడ, మహానాడు:
డ్రైన్ ల్లో పేరుకుపోయిన సిల్ట్ తొలగింపు ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని, వరద నీరు బయటకి వెళ్ళేందుకు నున్న రోడ్డు, బై పాస్ రోడ్డు, 100 అడుగుల రోడ్డులో చాలాచోట్ల గండ్లు కొట్టామని మంత్రి నారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన నగరంలోని



కండ్రిక, బోస్ నగర్, జర్నలిస్టు కాలనీ లో సుడిగాలి పర్యటన చేశారు.

వరద నీరు ఉన్న ప్రాంతాలతో పాటు శానిటేషన్ జరుగుతున్న చిన్న రోడ్లపై స్వయంగా బైక్ నడుపు కొంటూ పర్యటించారు. నిన్నటివరకూ వరద నీరు ఉన్న ప్రాంతాల్లో శరవేగంగా వందలాది పారిశుద్ధ్య కార్మికులతో జరుగుతున్న క్లీనింగ్ పనులను పర్యవేక్షిం



చారు. జర్నలిస్టు కాలనీలో నిల్వ ఉన్న వరద నీటిని భారీ మోటార్ లతో బయటికి పంపింగ్ చేస్తున్న పనులు పరిశీలించి, తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో ఏమన్నారంటే... వరద నీరు పోయేందుకు గండ్లు కొట్టిన చోట్ల తాత్కాలికంగా పైప్ లైన్ లు వేయాలని అధికారులకు సూచించాం.

భవిష్యత్తులో రోడ్లపై నీటి ప్రవాహానికి అడ్డు లేకుండా కల్వర్టు లు నిర్మిస్తాం. విజయవాడ సిటీలో వరద నీరు దాదాపు తగ్గిపోయింది. ఆదివారం నాటికి మొత్తం 32 వార్డులు సాధారణ స్థితికి వస్తాయి. వరద నీటితో ఇళ్ళలో చాలా బురద ఉంది. అన్ని వీధుల్లో ఫైర్ ఇంజిన్ లు ఏర్పాటు చేసి క్లీనింగ్ చేయిస్తున్నాం. వరద నీరు ఉన్న ప్రాంతాల్లో ఎన్యుమరేషన్ కొన్నిచోట్ల జరగలేదని బాధితులు చెబుతున్నారు. అలాంటి చోట్ల మరోసారి ఎన్యుమరేషన్ చేయమని అధికారులను అదేశించాం.

## 115 జీవోను రద్దు చేయాలి

సత్తెనపల్లి, మహానాడు:
115 జీవోను రద్దు చేయాలని కోరుతూ సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలోని స్టాఫ్ నర్సులు శనివారం ఏరియా వైద్యశాలలో ఆందోళన చేశారు. ఎన్నో ఏళ్ళుగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులను కాదని ఏఎన్ఎం లకు పదోన్నతులు కల్పిస్తూ విడుదల చేసిన జీవోను రద్దు చేయాలన్నారు. జీవో వల్ల తమ భవిష్యత్తులో రెగ్యులర్ అయ్యే పరిస్థితి కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించక పోతే ఆందోళన ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.




రెగ్యులర్ స్టాఫ్ నర్సులు, ఇతర ఆరోగ్య సిబ్బంది వారికి మద్దతు తెలిపారు. నర్సింగ్ సూపరింటెండెంట్ రాధా, హెడ్ నర్సు బంగారు పాప, నర్సింగ్ సిబ్బంది, మద్దతు తెలిపారు.

## డేంజర్ 'గ్రేస్'!

◆ గుంటూరు నడిబొడ్డున 'గ్రీన్ గ్రేస్' అడ్డగోలు నిర్మాణం
◆ కార్పొరేషన్‌కు ఒక ప్లాను, రైల్వేకు మరో ప్లాన్‌తో మోసం
◆ ఏ అనుమతులూ లేవు
◆ ప్రభుత్వ అధికారుల కుమ్మక్కు!
◆ మునిగిపోనున్న 5 వందల మంది వినియోగదారులు
◆ యంత్రాంగం చర్య తీసుకోకుంటే.. తామే రంగంలోకి...
◆ పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర హెచ్చరిక

గుంటూరు, మహానాడు:
పొన్నూరు వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన అంబటి మురళీ ఆధ్వర్యంలో గుంటూరు నగరం నడిబొడ్డున గ్రీన్ గ్రేస్ అపా ర్ట్మెంట్ నిర్మాణం అంతా అడ్డగోలుగా జరుగుతోంది.... 2015లో రెండు సెల్లార్‌లు, ఐదు ఫ్లోర్‌లో కోసం అనుమతి తీసుకున్నారు... 2017లో 15 ఫ్లోర్‌లకి అనుమతి కోరారు. ఇప్పటి వరకూ వాటికి ఎలాంటి అనుమతులు లేవని - పొన్నూరు



ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర ఆరోపించారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే... ఈ వెంచర్ వెనుక పక్కన రైల్వే ట్రాక్ వెళుతోంది. పట్టాల నుంచి 75 అడుగుల దూరం వదిలి పెట్టాలని రైల్వే శాఖ ఎన్వోసీ ఇచ్చింది. రైల్వే ఎన్వోసీకి భిన్నంగా ఇక్కడ నిర్మాణాలు జరుగు తున్నాయి. సరైన అనుమతులు లేకుండా ప్రభుత్వానికి, కార్పొరేషన్ అధికారులను మోసం చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు?

ఫైర్, ఎన్విరాన్మెంటల్, ఎయిర్ ట్రాఫిక్ ఎన్వోసీ, మైనింగ్ సెస్, ఇన్సురెన్సు పాలసీ ఉండాలి. ఏ ఒక్కటి లేవు. అధికారులు వాళ్ళతో కుమ్మక్కు అయ్యారు. సుమారు 5 వందల మందికి పైగా వినియోగదారులను మోసం చేశారు. సామాన్యుడిపై ప్రతాపం చూపించే అధికారులు వీళ్ళ మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? వందల మంది వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఇప్పటికైనా బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. రైల్వే అనుమతి కోసం ఒక ప్లాన్, కార్పొరేషన్ అనుమతి కోసం మరో ప్లాన్ ఇస్తారు. ఇన్ని లోపాలు ఉన్నా ఇప్పటికి నిర్మాణం చేపట్టడానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. నిర్మాణాలు ఆపి వినియోగదారులకు న్యాయం చేయాలి. అధికారులు స్పందించకపోతే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.



సీతారాం ఏచూరి భౌతికకాయం ఎయిమ్స్‌కు అప్పగించిన కుటుంబ సభ్యులు



## సెబ్ రద్దుపై ఉద్యోగుల హర్షం

◆ సీఎం బాబు, మంత్రి కొల్లు చిత్రపటాలకు క్షీరాభిషేకం

గుంటూరు మహానాడు:
వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెబ్‌ను రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం జీవోని జారీ చేయడంతో శనివారం రాష్ట్రవ్యాప్తం గా సెబ్ లో పనిచేస్తున్న సిబ్బంది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం అనందంతో బాణసంచా కాల్చి, వారికి కృతజ్ఞతలు తెలిపారు. సెబ్‌లో తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని, అధికారాలు ఇవ్వలేదని ఆవేదనతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సయిజ్ డీసీ ఎస్‌వీవీఎన్ బాబాజీరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## మునేరులో కొట్టుకుపోయిన చంటి మృతి

◆ కొటికలపూడి వాగు వద్ద మృతదేహం

నందిగామ, మహానాడు:
ఐదు రోజుల క్రితం నందిగామ పెద్ద మునేరులో కొట్టుకుపోయిన మాడుగుల చంటి అనే యువకుని మృతదేహం కొటికలపూడి వాగు వద్ద లభ్యమైంది. నందిగామ ఎమ్మార్వో సురేష్ బాబు పట్టణ సిఐ వై వి యల్ నాయుడు చొరవతో రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఏర్పాటు చేసి మృతదేహం కోసం గాలించినప్పటికీ ఫలితం లేకపోయింది. శనివారం కొటికలపూడి వాగు వద్ద మృతదేహాన్ని కనుగొన్నారు.

## అవి పుకార్లు!

◆ మంత్రి నారాయణ

విజయవాడ, మహానాడు:
నగరంలో పలు ప్రాంతాల్లోకి మళ్ళీ బుడమేరు వరద వస్తుందనేది కేవలం పుకార్లు మాత్రమేనని మంత్రి నారాయణ ప్రజలకు తెలిపారు. న్యూ ఆర్.ఆర్. పేట, జక్కంపూడి కాలనీ తో పాటు పలు ప్రాంతాల్లోకి వరద వస్తోందని శనివారం రాత్రి పుకార్లు షికార్లు చేశాయి.





దీంతో మంత్రి స్పందించారు. వీఎంసీ కమిషనర్ ధ్యాన చంద్ర, ఈఎన్‌సీ గోపాల కృష్ణా రెడ్డి తో ఫోన్ లో మాట్లాడి, సమాచారం తెలుసుకున్నారు. బుడమేరు కట్ట మళ్ళీ తెగింది అనేది పూర్తిగా అవాస్తవమని ఆయన కొట్టిపారేశారు. ప్రజలు ఎటువంటి ఆందోళనలకు గురికావద్దు.. విజయవాడ సేఫ్‌గా ఉందని భరోసా ఇచ్చారు.



పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ సలహాదారుగా నియమితులైన సందర్భంగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
10
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ ఆదివారం 15, సెప్టెంబర్ 2024 ‖



## ‘తెలుసు కదా’ ఫస్ట్ షెడ్యూల్ పూర్తి

స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ తన అప్ కమింగ్ మూవీ ‘తెలుసు కదా’ లో కంప్లీట్ న్యూ అండ్ స్టైలిష్ బెస్ట్ అవతార్‌లో కనిపించనున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ నీరజ కోన ఈ మూవీతో డైరెక్టర్ గా డెబ్యు చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ షెడ్యూల్ హైదరాబాద్‌లో పూర్తయింది. నెక్స్ట్ లెన్తీ షెడ్యూల్ కోసం సినిమా యూనిట్ సిద్ధమవుతోంది. ఈ సినిమా పనులు శరవేగంగాజరుగుతున్నాయి, ఇప్పటికే 50% షూటింగ్ పూర్తయింది. అవుట్‌పుట్‌తో టీమ్ హ్యాపీగా ఉంది. నెల రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి, వైవా హర్షలపై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాలోని మొదటి పాటను సిద్దు జొన్నలగడ్డ, రాశీఖన్నాలపై చిత్రీకరించారు. వర్కింగ్ స్టిల్స్ సెట్స్‌లో ప్లజెంట్ ఎట్మాస్ఫియర్ ని ప్రజెంట్ చేస్తున్నాయి.

## దళపతి విజయ్ ది అన్‌స్టాపబుల్ యుఫోరియా




కోట్లాది మంది ఎదురు చూస్తోన్న క్షణాలు వచ్చేశాయి. చరిత్ర సృష్టించటానికి కె.వి.ఎన్.ప్రొడక్షన్ సిద్ధంగా ఉంది. ఈరోజు ఫ్యాన్స్‌కు 5 నిమిషాల 30 సెకన్ల హృదయానికి హత్తుకునే వీడియోతో ఓ ఎమోషనల్ రోల్ కోస్టర్‌ను అందించారు. ఇందులో దళపతి విజయ్ తిరుగులేని లెగసీని సెలబ్రేట్ చేశారు. ఇదొక సాధారణమైన బహుమతి అయితే కాదు. ఇదొక ముగింపుకి ప్రారంభం.. దళపతి 69.. దళపతి విజయ్ చివరి సినిమాకు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ ఇప్పటి వరకు చేసిన ప్రకటనల్లో ఇదెంతో ప్రత్యేకమైనది. ప్రేక్షకులు, అభిమానుల హృదయాలకు కెవిఎన్ దగ్గరగా వెళ్లింది. ఇదేదో ప్రత్యేకమైన రీల్ మాత్రం కాదు. ఇండియన్ సినిమాలో, అభిమానుల గుండెల్లో మరెవ్వరూ సంపాదించలేని గొప్ప స్థానాన్ని దక్కించుకున్న దళపతి విజయ్‌కి సంబంధించింది. అందరి గుండె లోతుల్లో అసమానమైన ఆయన స్థానానికి సంబంధించింది. వీధుల్లో, స్టేడియాల్లో అతని పేరుతో వచ్చే ప్రతిధ్వనికి ఈ వీడియో ఓ సజీవ సాక్ష్యంగా నిలిచింది. దళపతి విజయ్ సినిమాలనేవి కేవలం ఆస్వాదించటానికే కాదు, అవి జీవితాన్ని మార్చాయి. అభిమానుల భావోద్వేగాలతో వారి హృదయాలు అతని రూపంతో నిండిపోయాయి. ఇది వరకు ఎన్నడూ లేనివిధంగా దేశ వ్యాప్తంగా ఉన్న నగరాలన్నీ భావోద్వేగంతో కూడిని నిరీక్షణతో ఎదురు చూశాయి. సిల్వర్ స్క్రీన్‌ను మించి లార్జర్ దేన్ లైఫ్ అనేలా సినిమాలు చేసిన వ్యక్తిని వెండితెరపై చివరిసారి వీక్షించటానికి, గౌరవించటానికి మేమంతా సంఘటితంగా ఉన్నామని అందరూ అంటున్నారు.



## రాజాసాబ్, స్త్రీ2ని క్రాస్ చేస్తుందా?

ఈ మధ్య కాలంలో సినిమాలన్నీ హారర్, కామెడీ, థ్రిల్లర్స్‌కి పెద్ద పీట వేస్తున్నారు దర్శకులు. అలాంటి స్టోరీలను ప్రేక్షకులు ఎక్కువగా ఎంజాయ్ చేస్తున్నారు.

ప్రస్తుతం హర్రర్ కామెడీ సినిమాల ట్రెండ్ నడుస్తోంది. అన్ని భాషల నుంచి క్రమం తప్పకుండా వరుసగా హర్రర్ కామెడీ సినిమాలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో వచ్చిన పలు హర్రర్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. కొన్ని మాత్రం నిరాశ పరిచాయి. బాలీవుడ్ లో విడుదలైన ‘స్త్రీ 2’ ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వంద కోట్లు వసూళ్లు అయితే గొప్ప విషయం అనుకుంటే స్త్రీ 2 ఏకంగా రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. బాహుబలి 1 రికార్డ్‌లతో పాటు పలు రికార్డులను స్త్రీ 2 సినిమా బ్రేక్ చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. స్త్రీ 2 సినిమా ఘన విజయం సాధించిన నేపథ్యంలో త్వరలోనే రాబోతున్న ప్రభాస్, మారుతిల ‘రాజా సాబ్’ కూడా ఘన విజయం సాధిస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దర్శకుడు మారుతి రాజాసాబ్ సినిమాను హర్రర్ కామెడీ కాన్సెప్ట్ తో రూపొందిస్తున్నాడు. ప్రభాస్ అభిమానులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో రాజాసాబ్ కి ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. పైగా ప్రభాస్ గత చిత్రాలు సలార్, కల్కి లు బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సినిమాలుగా నిలిచిన విషయం తెల్సిందే. ప్రభాస్ ను ఇన్ని రోజులు వరుసగా యాక్షన్ సినిమాల్లోనే చూస్తున్న ప్రేక్షకులకు కాస్త మార్పు అన్నట్లుగా హర్రర్ సినిమాలో అదీ కామెడీ టచ్ ఉండే సబ్జెక్ట్ లో చూడబోతున్నందుకు చాలా ఆసక్తిగా ఉన్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న రాజాసాబ్ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 2025 ఏప్రిల్ 10న రాజాసాబ్ ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.



## ‘హరుడు’తో కమ్ బ్యాక్ ఇస్తున్న హీరో వెంకట్

శ్రీ సీతా రాముల కల్యాణం చూతము రారండి, అన్నయ్య, ప్రేమ కోసం, శివ రామరాజు లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలతో అలరించిన హీరో వెంకట్ సినిమాల్లోకి కమ్ బ్యాక్ ఇస్తున్నారు. మైత్రి ఆర్ట్స్ & మైత్రి బాక్సఆఫీస్ బ్యానర్ లో వెంకట్ హీరో రూపొందుతున్న మాస్ కమర్శియల్ ఎంటర్ టైనర్ ‘హరుడు’. శ్రీహరి ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డి. ప్రవీణ్ రెడ్డి, డి.దిక్కల లక్ష్మణరావు నిర్మిస్తున్నారు. ఈ సినిమా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నవంబర్ లో ఈ సినిమాని రిలీజ్ చేయడానికి మేకర్స్ సన్నహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు రాజ్ తాళ్లూరి మాట్లాడుతూ.. ఇది కంప్లీట్ మాస్ కమర్షియల్ ఎంటర్ టైనర్. ప్రేక్షకులు కొరుకునే అన్ని ఎలిమెంట్స్ ఇందులో వుంటాయి. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించే కథ. వెంకట్ గారి ఇది మంచి కం బ్యాక్ మూవీ అవుతుంది’ అన్నారు.





## రమేష్ వర్మ దర్శకత్వంలో రాఘవ లారెన్స్

ఉత్తమ విలువలు కలిగిన నిర్మాత, విద్యావేత్త, కె.ఎల్. యూనివర్శిటీ ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ గురించి టాలీవుడ్‌లో తెలియనివారే ఉండరు. రాక్షసుడు, ఖిలాడీలాంటి బ్లాక్ బస్టర్ సినిమాల నిర్మాతగా ఆయన అందరికీ సుపరిచితులు. ఎ స్టూడియోస్ ఎల్ ఎల్ పీ పతాకంపై పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు కోనేరు సత్యనారాయణ. నీలాద్రి ప్రొడక్షన్స్, హవీష్ ప్రొడక్షన్స్ తో కలిసి లేటెస్ట్ ప్రాజెక్టును అనౌన్స్ చేశారు కోనేరు సత్యనారాయణ. తమ సంస్థలో ఇంతకు ముందు రాక్షసుడు, ఖిలాడీ సినిమాలను తెరకెక్కించిన రమేష్‌వర్మతో మరోసారి ప్రాజెక్ట్ చేయనున్నారు కోనేరు సత్యనారాయణ. ఈ సారి బిగ్ యాక్షన్ అడ్వంచరస్‌కి శ్రీకారం చుట్టనున్నారు. రమేష్‌వర్మతో కోనేరు సత్యనారాయణకు ఇది హ్యాట్రిక్ కొలాబరేషన్. ఇటీవల వరుస సక్సెస్‌ల మీదున్న రాఘవ లారెన్స్ ఈ తాజా సినిమాలో హీరోగా నటించనున్నారు. అత్యంత భారీ వ్యయంతో ప్రాజెక్టును తెరకెక్కించనున్నారు మేకర్స్. కొరియోగ్రాఫర్‌గా అత్యున్నత ప్రతిభ కనబరిచి హీరోగా మెప్పిస్తున్న రాఘవ లారెన్స్ కెరీర్‌లో ఇది 25వ సినిమా కావడం గమనార్హం. నవంబర్‌లో షూటింగ్‌ను ప్రారంభించి 2025 సమ్మర్‌లో విడుదల చేయటానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



## “ఫియర్” ఫస్ట్ లుక్ పోస్టర్

హీరోయిన్ వేదిక లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా “ఫియర్”. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు Dr. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. “ఫియర్” సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్ లో 60 కి పైగా అవార్డ్స్ లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. “ఫియర్” సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను స్టార్ డైరెక్టర్, కొరియోగ్రాఫర్ ప్రభుదేవా సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ ఆసక్తికరంగా ఉందన్న ఆయన చిత్ర యూనిట్ కు బెస్ట్ విశెస్ అందజేశారు. ఒక చీకటి గదిలో హీరోయిన్ భయపడుతూ చూస్తున్న స్టిల్ తో డిజైన్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ కథతో రూపొందిన “ఫియర్” సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమవుతోంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144